తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
15 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :

## నిరాధార ఫిర్యాదులు, తప్పుడు ప్రచారాన్ని ఉపేక్షించం : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవు**



**పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) :** అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సామాజిక కార్యకర్తగా చెప్పుకునే పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన బొబ్బిలి సత్యనారాయణ అధికారులను అనవసరంగా అప్రతిష్ఠపాలు చేసే విధంగా లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి రాఘవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏల్లమ్మ ఆలయ నిర్మాణానికి సరైన అనుమతులు లేవంటూ బొబ్బిలి సత్యనారాయణ 02.01.2023న లోకాయుక్త కు ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఫిర్యాదుపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, అవసరమైన వివరాలతో కూడిన నివేదికను లోకాయుక్తకు సమర్పించినట్లు పేర్కొన్నారు. అధికారులు సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం, బొబ్బిలి సత్యనారాయణ దాఖలు చేసిన ఫిర్యాదు నిరాధారమైనది, వేధింపులకు ఉద్దేశించినదిగా లోకాయుక్త పేర్కొంటూ 22.12.2025న ఫిర్యాదును కొట్టివేసిందని కలెక్టర్ తెలిపారు. తప్పుడు,నిరాధార ఫిర్యాదు ద్వారా లోకాయుక్త సంస్థ సమయంతో పాటు ప్రభుత్వ అధికారుల విలువైన సమయాన్ని కూడా వృథా చేసినందుకు తెలంగాణ లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 13- ఏ కింద రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లోకాయుక్త ఆదేశాల మేరకు రూ.10,000 జరిమానాను రెవెన్యూ రికవరీ చట్టం కింద బొబ్బిలి సత్యనారాయణ నుంచి వసూలు చేసి ముఖ్యమంత్రి సహాయనిధిలో జమ చేయ డానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలపై వాస్తవాధారాలతో ఫిర్యాదులు చేయడాన్ని ప్రభుత్వం స్వాగతిస్తుందని,అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం లేదా ప్రభుత్వ అధికారులను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో నిరాధార ఆరోపణలు చేయడం, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని జిల్లా కలెక్టర్ అన్నారు. అధికారులపై తప్పుడు వార్తలు,నిరాధార ఆరోపణలు వ్యాప్తి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ఎవరినీ ఉపేక్షించబోమని,అలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## అక్రమ మద్యం దందపై ఎక్సైంజ్ అధికారుల స్పెషల్ రైడ్

**కథలాపూర్ మండలంలో మహారాష్ట్ర లిక్కర్ కలకలం**

**2.5 లక్షల మద్యం పట్టివేత**



**కథలాపూర్ ఆగస్టు 14 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలో విక్రయిస్తున్న వ్యక్తులను ఎక్సైంజ్ అధికారులు స్పెషల్ రైడ్ నిర్వహించి పట్టుకోవడం జరిగింది . మహారాష్ట్ర లోని తక్కువ ధరకు లభించే కొన్ని కంపెనీలకు చెందిన మద్యాన్ని కొందరు వ్యక్తులు కలిసి జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని ఒక బృందంగా ఏర్పడి గ్రామాల్లో విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైంజ్ అధికారులు దాడులు చేపట్టారు మెట్పల్లి ఆప్కారి శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ బృందాలతో కలిసి శుక్రవారం గంభీర్పూర్, బొమ్మన గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన మద్యంపై దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో సుమారుగా రూపాయలు 2.5 లక్షల విలువైన మద్యం ను పట్టుకున్నట్టు మెట్పల్లి ఎక్సైజ్ ఎన్ హెచ్ ఓ వినోద్ రాథోడ్ తెలిపారు. గంబీరుపూర్ గ్రామానికి చెందిన జువ్వజీ శ్రీనివాస్,బొమ్మన కి చెందిన పంజల గంగాధర్ గౌడ్ మహారాష్ట్ర నుంచి అక్రమంగా తీసుకువచ్చి గత వారం రోజులుగా విక్రయించినట్లు గుర్తించారు ప్రస్తుతం పట్టుబడిన మద్యం కూడా మహారాష్ట్రలోని దాద్రా నగర్ హవేలీ నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా తనిఖీలు నిర్వహించమని అయితే ఎక్కడ అక్రమ మద్యం లభ్యం కాలేదని అధికారులు తెలిపారు దాడుల్లో గంగాధర్ గౌడ్ ను అరెస్టు చేయగా శ్రీనివాస్ పరార్ లో ఉన్నట్లు పేర్కొన్నారు ఇద్దరు పైన కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎన్ హెచ్ ఓ వినోద్ రాథోడ్ తెలిపారు. ఈ దాడుల్లో కరీంనగర్ జగిత్యాల్ మెట్పల్లి స్పెషల్ పార్టీ బృందాలు సంయుక్తంగా పాల్గొని ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్ రావు ఎన్ నరేందర్ రాజమౌళి తిరుపతి తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా..**

**గోదావరిఖని, జనంసాక్షి :** పోలీసు శాఖలో అప్పగించిన బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఆర్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన టీ.మోహన్,ఎస్. సత్తయ్యలు పోలీస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పదోన్నతి అనేది మరింత బాధ్యతతో కూడిన అవకాశమని పేర్కొ న్నారు. విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా విధులు



నిర్వహించాలని తెలిపారు. పదోన్నతి పొందిన అధికారులు తమ బాధ్యతలను మరింత సమర్థ వంతంగా నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీలు ప్రతా ప్, రమేష్,ఆర్ఐలు దామోదర్, రమేష్, ఆర్ఎస్ఐపోచలింగం,సీసీహరీష్ పాల్గొన్నారు.

**చాక్లెట్లు, బిస్కెట్ల ఆశ చూపి..**

## ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడి

**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడి ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మంథని ఎస్ఐ సందీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాధితురాలి తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వారి ఆరేళ్ల కుమార్తె అదే గ్రామంలోని పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. ఈ నెల 12న తల్లిదండ్రులు ఇద్దరూ పనులకు వెళ్లారు. సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన చిన్నారికి ఇంటి సమీపంలో నివసించే ఓ వ్యక్తి చాక్లెట్లు, బిస్కెట్లు ఇస్తానని ఆశ చూపి తన ఇంటికి తీసుకెళ్లి లైంగికంగా అసభ్యంగా ప్రవర్తించినట్లు చిన్నారి తన తల్లికి తెలిపింది. చిన్నారి నొప్పిగా ఉందని చెప్పడంతో తల్లిదండ్రులు ఈ నెల 13న మంథని, గోదావరిఖనిలోని ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించారు. వైద్యులు అనుమానాస్పద పరిస్థితి ఉన్నట్లు తెలిపారు. దీంతో బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్‌కుమార్ తెలిపారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

**ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**○అస్తవ్యస్థ పరిస్థితులు నెలకొని ఉండడం పట్ల అసంతృప్తి**

**○తక్షణమే పారిశుధ్య సమస్యను చక్కదిద్దాలని ఆదేశం**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 జనంసాక్షి :** నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి (జీ.జీ.హెచ్)ను కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పరిసరాలు, ఆవరణను ప్రతి అంగుళం పరిశీలించారు. అడుగడుగున నెలకొని ఉన్న అస్తవ్యస్థ పరిస్థితులను చూసి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎనిమిది అంతస్తుల భవన సముదాయంతో కూడిన ఈ ఆసుపత్రిలో నిర్వహణ లోపాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని అన్నారు. అనేక చోట్ల డ్రైనేజీ పైప్ లైన్ల లీకేజీలు ఉండడం, ఆసుపత్రి ప్రాంగణంలో వ్యర్థ జలాలు నిలిచి ఉండడం, పరిసరాలు దుర్గంధం వెదజల్లుతూ ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారుల పనితీరును ఆక్షేపించారు. ప్రత్యేకించి సానిటేషన్ విభాగం లోపాలను ఎత్తి చూపారు. పరిస్థితి ఇలా ఉంటే చికిత్స కోసం వచ్చే వారు, ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు.



ఆస్పత్రి లోపలి భాగంతో పాటు, బయట ప్రాంగణం లోనూ ఏ ఒక్క చోట కూడా నీరు నిల్వ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఆవరణలో ఉన్న ఓపెన్ డ్రైనేజీల మీద పైకప్పు నిర్మించాలని, మురుగు జలాలు నిలిచిపోకుండా వాటిని శుభ్రం చేయించాలన్నారు. పారిశుధ్య వ్యవస్థను చక్కదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర పరిశీలన జరపాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం పేరుకుపోకుండా రోజువారీగా వెంటదివెంట తొలగిస్తూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని జీ.జీ.హెచ్ అధికారులను ఆదేశించారు.

## ఫోరెన్సిక్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాల మోర్చరీలో మెరుగైన సదుపాయాలు**



**పెద్దపల్లి,ఆగస్టు 14 (జనంసాక్షి) :** రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగం ద్వారా ప్రజలకు, పోలీసు శాఖకు,న్యాయవ్యవస్థకు సకాలంలో నాణ్యమైన మెడికో-లీగల్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగంలో ప్రతి నెల సుమారు 30 మెడికో-లీగల్ పోస్టుమార్టంలు నిర్వహిస్తున్నారని, ఇందులో పలు క్లిష్టమైన, సవాళ్లతో కూడిన కేసులు కూడా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఫోరెన్సిక్ వైద్యులు శాస్త్రీయ పద్ధతుల్లో, నిష్పక్షపాతంగా, సకాలంలో పోస్టుమార్టంలు నిర్వహిస్తూ పోలీసు శాఖ దర్యాప్తులో, న్యాయవ్యవస్థలో న్యాయం జరిగే ప్రక్రియలో కీలక సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సందర్భాల్లో,

## విద్యార్థులకు షూస్ పంపిణీ




**ముత్తారం, ఆగస్టు 14(జనం సాక్షి):** ముత్తారం మండలం ఒడేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బూర్ల రాజేందర్ షూస్ పంపిణీ చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక సేవా దృక్పథంతో ఆయన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ పోతిపెద్ది కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించేందుకు ప్రభుత్వం, పాఠశాల యాజమాన్యంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి షూస్ అందించడం ద్వారా బూర్ల రాజేందర్ సామాజిక బాధ్యతను చాటుకున్నారని పలువురు కొనియాడారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. షూస్ అందుకున్న విద్యార్థులు బూర్ల రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరు నిండడంతో రైతుల్లో చిగురిస్తున్న ఆశలు



**గంభీరావుపేట ఆగస్టు 14 (జనం సాక్షి):** ఎగువ మానేరు జలాశయం నీటితో నిండడంతో గంభీరావుపేట మండలంలోని రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో జలాశయంలోకి భారీగా నీరు చేరుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఊరటనిస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పనులు వేగం పుంజుకున్నాయి. వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. పొలాలను దుక్కులు దున్ని విత్తనాలు వేసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. వర్షాలు అనుకూలంగా కొనసాగితే ఈ సీజన్‌లో పంటలు ఆశాజనకంగా పండుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం ఎలా ఉంటుందోనని రైతుల్లో కొంత ఆందోళన నెలకొంది. అయితే ప్రస్తుత కురుస్తున్న వర్షాలు, ఎగువ మానేరు జలాశయంలో పెరుగుతున్న నీటిమట్టం రైతుల్లో ధైర్యాన్ని నింపుతున్నాయి. సాగునీటికి తోడు వర్షాలు కూడా సమృద్ధిగా కురిస్తే వ్యవసాయానికి ఇబ్బందులు ఉండవని రైతులు భావిస్తున్నారు. ఎగువ మానేరు పరిధిలో నీటి లభ్యత పెరగడంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాలు కూడా మెరుగుపడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. బావులు, బోర్లు, చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు పెరిగితే రాబోయే రోజుల్లో పంటలకు సాగునీటి కొరత తగ్గుతుందని ఆశిస్తున్నారు. మండల వ్యాప్తంగా రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా మారడంతో గ్రామాల్లో పల్లె వాతావరణం సందడిగా కనిపిస్తోంది. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు కొనుగోళ్లు చేస్తున్నారు. వ్యవసాయ కూలీలకు కూడా పనులు లభిస్తున్నాయి. ప్రస్తుత వర్షాల పరిస్థితి ఇదే విధంగా కొనసాగి ఎగువ మానేరు జలాశయంలో నీటి నిల్వలు నిలకడగా ఉంటే ఈ ఖరీఫ్ సీజన్ రైతులకు మంచి ఫలితాలు అందించే అవకాశం ఉందని రైతులు ఆశిస్తున్నారు. ప్రకృతి అనుకూలిస్తే పంటలు చేతికొచ్చి తమ కష్టాలు తీరుతాయని గంభీరావుపేట మండల రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నర్మాల ప్రాజెక్టును కాపాడాలి

- యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి.
- రూ.500 కోట్లతో సమగ్ర అభివృద్ధి చేపట్టాలి: చాడ వెంకటరెడ్డి



**గంభీరావుపేట ఆగస్టు 14 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్, గంభీరావుపేట మండలాలకు జీవనాడిగా ఉన్న నర్మాల ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని సీపీఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. నర్మాల ప్రాజెక్టు నిర్మాణం 1946 నుంచి 1951 మధ్య పూర్తయిందని, 70 నుంచి 75 ఏళ్ల కాలంలో ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడికతీత చేపట్టామని ప్రకటించినప్పటికీ, నర్మాల ప్రాజెక్టులో ఇప్పటికీ భారీగా పూడిక పేరుకుపోయిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు




గడిచినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదన్నారు. స్థానిక ప్రజలు, జేఏసీ, 'నర్మాల బచావో' ఉద్యమకారులు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని పేర్కొన్నారు. 2.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు ప్రస్తుతం పూడిక కారణంగా కేవలం 1.2 టీఎంసీలకే పరిమితమైందని తెలిపారు. ముస్తాబాద్, గంభీరావుపేట ప్రాంతాలు మెట్ట ప్రాంతాలు కావడంతో ఇక్కడి రైతులకు నర్మాల ప్రాజెక్టు వరప్రసాదంగా మారిందన్నారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతులు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం ప్రాజెక్టులో గేట్లు కూడా లేకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం మరింత తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సుమారు 22 నుంచి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఈ ప్రాజెక్టు తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. నర్మాల ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని, అందుకోసం ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించి సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. అవసరమైతే ప్రతినిధి బృందంతో కలిసి ముఖ్యమంత్రిని నేరుగా కలిసి సమస్యను వివరిస్తామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీ పనులను కూడా ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి, మిడ్ మానేరు, కొండపోచమ్మ వంటి ప్రాజెక్టులతో అనుసంధానం ద్వారా నర్మాల ప్రాజెక్టుకు శాశ్వతంగా నీటి సరఫరా జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గోదావరి జలాలను నర్మాల ప్రాజెక్టుకు అనుసంధానం చేయడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నర్మాల ప్రాజెక్టును కాపాడేందుకు సీపీఐ కంకణం కట్టుకుందని, ప్రాణం ఉన్నంత వరకు ఈ సమస్యపై పోరాటం కొనసాగిస్తామని చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డితో పాటు సీపీఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి బృందం జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ కార్యదర్శి గుంటి వేణు, కార్యవర్గ సభ్యులు పంతం రవి, మీసం లక్ష్మణ్, సోమ నాగరాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది కొరతతో అస్తవ్యస్తంగా వైద్య సేవలు

- వైద్యం కోసం వచ్చిన ప్రజలకు తప్పని నిరీక్షణ
- అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రులే దిక్కు



**ముత్తారం ఆగస్టు 14(జనంసాక్షి):** ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రాథమిక వైద్య సేవలు సిబ్బంది కొరత కారణంగా ఆశించిన స్థాయిలో అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు వైద్యం కోసం వస్తున్నప్పటికీ, అందుకు అనుగుణంగా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అనేక గ్రామాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్య కేంద్రంగా ఉంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు చిన్నపాటి అనారోగ్యాల నుంచి అత్యవసర వైద్యం వరకు ప్రభుత్వ ఆసుపత్రిపైనే ఆధారపడుతున్నారు. అయితే ఆసుపత్రిలో అవసరమైన స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో వైద్య సేవలు పొందేందుకు రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రజలు చెబుతున్నారు. ముఖ్యంగా దూరప్రాంత గ్రామాల నుంచి రవాణా సౌకర్యాలు ఉపయోగించుకుని ఆసుపత్రికి చేరుకునే రోగులకు సకాలంలో వైద్యం అందకపోతే మళ్లీ ఇతర ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అంటున్నారు. దీంతో ప్రయాణ ఖర్చులతో పాటు ప్రైవేట్ వైద్యానికి అయ్యే అదనపు ఖర్చు కూడా భరించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఆసుపత్రిలో ఉన్న కొద్దిమంది సిబ్బందిపైనే అధిక పనిభారం పడుతున్నట్లు తెలుస్తోంది. రోగుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది లేకపోవడంతో వైద్య సేవల నిర్వహణ కష్టతరంగా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకవైపు రోగుల రద్దీ, మరోవైపు సిబ్బంది కొరత కారణంగా ఆసుపత్రి సిబ్బంది కూడా ఒత్తిడికి గురవుతున్నారని చెబుతున్నారు. వైద్యాధికారి, ల్యాబొరేటరీ, ఇతర సహాయక విభాగాల్లో అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉంటే రోగులకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రధానంగా ఆధారపడే గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సిబ్బంది కొరత మరింత ఇబ్బందికరంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. సమయానికి వైద్య పరీక్షలు, అవసరమైన మందులు, ల్యాబ్ పరీక్షలు అందుబాటులో లేకపోతే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సహాయం అందడం అత్యంత కీలకమని, అలాంటి సమయంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడం రోగులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుందనే నమ్మకంతో ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్నారు. అయితే అవసరమైన సిబ్బంది లేకపోవడం వల్ల ప్రభుత్వ వైద్యంపై ఆధారపడే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని అంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, కేవలం భవనాలు, పరికరాలు ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా వాటిని సమర్థంగా నిర్వహించేందుకు సరిపడా సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఖాళీలను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర అవసరమైన సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలని కోరుతున్నారు. అలాగే ఆసుపత్రిలో సిబ్బంది అందుబాటు, వైద్య సేవల నిర్వహణపై ఉన్నతాధికారులు తరచూ పర్యవేక్షణ చేపట్టాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కేసు ఉపసంహరించుకోవాలి

- హుజూరాబాద్‌లో ధర్నా, రాస్తారోకో
- ఆందోళనకు ప్రజాసంఘాలు, బీఆర్ఎస్ మద్దతు




**హుజూరాబాద్, ఆగస్టు 14 (జనం సాక్షి):** హుజూరాబాద్ పట్టణంలోని జర్నలిస్టుల నివేశన స్థలాల అంశంపై కాంగ్రెస్ నాయకుడు స్వామిరెడ్డి కోర్టులో దాఖలు చేసిన కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిరెడ్డి వైఖరిని నిరసిస్తూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జర్నలిస్టులు చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమానికి పలు ప్రజాసంఘాల నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ నిరసనను ఉద్దేశించి హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి కాయిత రాములు, కామని రవీందర్ మాట్లాడుతూ పట్టణంలో జర్నలిస్టులు గత రెండు దశాబ్దాలుగా నివేశన స్థలాల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో కేసీ క్యాంప్ పరిధిలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించారని, ఇప్పటికే పలువురు జర్నలిస్టులు అక్కడ నివాసాలు కూడా నిర్మించుకున్నారని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే ఎంతోమంది ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకుడు స్వామిరెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టుల స్థలాలపై న్యాయస్థానంలో కేసు వేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను సామరస్యంగా పరిష్కరించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా కళాకారులు ఆలపించిన గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన జర్నలిస్టులు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రజాసంఘాల బాధ్యులు, చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, దేవసాని ప్రియదర్శిని, తునికి సమ్మయ్య, సందెల వెంకటేష్, మాడుగుల ఓదెలు, గడ్డం విశాల్, కౌన్సిలర్లు గందే శ్రీనివాస్, వర్ధినేని రవీందర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, అకెనపల్లి శిరీష, కొలిపాక సమ్మయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపు



**మల్లాపూర్ ఆగస్టు 14 (జనం సాక్షి):** మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ పతాకాలను చేతబూని గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా, స్వాతంత్ర్యం కోసం లక్షలాది మంది అమరవీరుల బలిదానాలు, త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సాధించిన మహనీయులను స్మరించుకోవడమే ర్యాలీ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలని, దేశ సమగ్రత, ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు పూర్తవుతున్న సందర్భంగా దేశం వ్యవసాయపరంగా, పారిశ్రామికంగా, శాస్త్ర సాంకేతిక రంగాల్లో, విద్యా, వైద్య తదితర అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. దేశ అభివృద్ధికి కృషి చేసిన మహనీయులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ, ఉపసర్పంచ్ ప్రణయ్, ప్యాక్స్ చైర్మన్ మోహన్ రెడ్డి, సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు, అందే సత్యం, దుర్శెట్టి రాజేశం, నవీన్, గణేష్, నాగభూషణం, లక్ష్మీనారాయణ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# యువ సమ్మేళన సమితి అధ్యక్షుడిగా రేగులకార్తీక్



ఇల్లంతకుంట జులై 14 (జనంసాక్షి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జన్మ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇల్లంతకుంట ఖండ యువ సమ్మేళన సమితి అధ్యక్షుడిగా రేగుల కార్తీక్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ఇల్లంతకుంట, తంగళ్లపల్లి మండలాలకు చెందిన 15 నుంచి 40 సంవత్సరాల లోపు యువకులందరూ ఈనెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీ రాజరాజేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించే యువ సమ్మేళనంలో పాల్గొనాలని కోరారు. సమరసత, సోదరభావం, జాతీయతా భావాలు, దేశభక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. అందరూ కలిసి యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు, తాటిపెల్లి మహేష్, కాసుపాక కిషన్, అనిల్, సంతోష్, హరీష్, నవీన్, ప్రశాంత్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు ప్యాక్స్ వెన్నుదన్నుగా నిలవాలి



**ఇల్లంతకుంట, ఆగస్టు 14 (జనంసాక్షి):** ఇల్లంతకుంట మండల వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా వూట్కూరు రమణారెడ్డి, వైస్ చైర్మన్‌గా యాస తిరుపతిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా గుండ వెంకటేష్, ఒగ్గు రమేష్, కేతిరెడ్డి నవీన్‌రెడ్డి, సొల్లు కవిత, ఉప్పుల శ్రీనివాసరెడ్డి, సింగిరెడ్డి లక్ష్మి, కోనేటి నర్సయ్య, ముక్కిస ఎల్లారెడ్డి, ఎలుక అనిల్ కుమార్, ఏలేటి మాధవరెడ్డి, జపా బాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

# ఎండపల్లి బీఆర్ఎస్ అధ్యక్ష రేసులో అల్లె వెంకటేష్ యాదవ్

- తెలంగాణ ఉద్యమకారుడిగా పార్టీలో క్రియాశీల పాత్ర
- అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్న కార్యకర్తలు



**ఎండపల్లి, జగిత్యాల జిల్లా, ఆగస్టు 14 (జనం సాక్షి):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గొడిశెలపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు అల్లె వెంకటేష్ యాదవ్ బీఆర్ఎస్ ఎండపల్లి మండల పార్టీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావం నుంచి ప్రస్తుత భారత రాష్ట్ర సమితి వరకు పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా, సౌమ్యుడిగా, ఏనాడు పదవులు ఆశించని నేతగా అల్లె వెంకటేష్ యాదవ్‌కు పేరుంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని యువతలో ఉత్సాహాన్ని నింపుతూ ప్రోత్సహించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అనుచరుడిగా ఉంటూ ప్రతి ఎన్నికల్లో కొప్పుల గెలుపు కోసం అహర్నిశలు అలుపెరుగని కృషి చేసి నమ్మిన బంటుగా ఉన్నారని అనుచరులు చెబుతున్నారు. ఎండపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా అల్లె వెంకటేష్ యాదవ్ కొనసాగుతున్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి వెల్గటూర్ మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన వెంకటేష్ యాదవ్ కొప్పుల గెలుపునకు మద్దతుగా తన సామాజిక వర్గాన్ని ఏకం చేసి ఏకగ్రీవ తీర్మానం చేయించి, కొప్పులకు ఓట్లు వేయించడంలో సఫలీకృతుడయ్యారని పార్టీ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. ప్రస్తుతం మండలంలో గులాబీ పార్టీ బలహీనపడుతున్న తరుణంలో వెంకటేష్ యాదవ్ లాంటి సమర్థవంతమైన నాయకుడికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తే పార్టీకి పూర్వ వైభవం తీసుకురావచ్చని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో బలమైన యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు గతంలో బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారిలో అధిక శాతం ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలో ఉండగా, మరికొందరు స్తబ్దతగా ఉంటూ క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. వెంకటేష్ యాదవ్‌కు మండల వ్యాప్తంగా అందరితో సత్సంబంధాలు ఉండటమే కాకుండా, తన సామాజిక వర్గంలో పట్టు నిలుపుకొని వరుసగా ఆరుసార్లు ఏకగ్రీవంగా యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని అనుచరులు చెబుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ వెంకటేష్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేసినా ఆయన పార్టీ గీత దాటలేదని, బీఆర్ఎస్ పార్టీని వీడలేదని పేర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయనకు మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినట్లయితే స్తబ్దతగా ఉన్న నాటి తెలంగాణ ఉద్యమకారులు, యాదవ సంఘం నాయకులతో పాటు సబ్బండ వర్గాలు బీఆర్ఎస్‌కు చేరువయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. కాగా గతంలో పార్టీ అధ్యక్ష పదవి రెండు పర్యాయాలు బీసీ సామాజిక వర్గానికే అప్పగించగా, మళ్లీ బీసీకే కేటాయిస్తారా అనే సందేహం కార్యకర్తల్లో నెలకొంది. ఒకవేళ బీసీకి కేటాయిస్తే అల్లె వెంకటేష్ యాదవ్‌కు బాధ్యతలు అప్పగిస్తే పార్టీ పురోగతి చెందుతుందని కార్యకర్తలు వాదిస్తున్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సైతం అల్లె వెంకటేష్ యాదవ్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఏదేమైనా ఎండపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందా లేదా అనేది వేచి చూడాల్సిందే.

# ఆగస్టు 15 ఆకృతిలో నరేంద్ర విద్యార్థులు



**గంగాధర ఆగస్టు 14 (జనంసాక్షి):** మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయం హైస్కూల్ విద్యార్థులు ఆగస్టు 15 ఆకృతిలో ఆకట్టుకున్నారు. నేడు జరుగనున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 15 ఆకృతిలో క్రమశిక్షణతో నిలబడి ఆకట్టుకున్నారు. విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకతను తెలియజేయడంతో పాటు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను గుర్తు చేసుకునేలా ఈ ఆకృతి నిలుస్తుందని పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, గుత్తుల గోపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆశాభావం వ్యక్తం చేశారు.

# హమాలీ కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



**ముస్తాబాద్ ఆగస్టు 14 (జనం సాక్షి):** హమాలీ కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ, సీడబ్ల్యూఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గీత బిక్షపతి డిమాండ్ చేశారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గీత బిక్షపతి మాట్లాడుతూ హమాలీ కార్మికుల ఆశయ సాధన కోసం శ్రమజీవులు, యువకులు ముందుండి పోరాడుతున్నారని తెలిపారు. హమాలీ కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న హమాలీ కార్మికుల వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు కోసం సీఐటీయూ ఎన్నో పోరాటాలు చేసిందని తెలిపారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీ కార్మికుల కోసం వెంటనే బోర్డు ఏర్పాటు చేసి హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు నిండిన ప్రతి హమాలీ కార్మికునికి రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముస్తాబాద్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమాలి కార్మికులు ఎల్ల రమేష్, సిహెచ్ నరసింహులు, కట్కూరి నరేష్, ఎల్ల సంజీవ్, మాదూరి రమేష్, లోకం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ఉపాధ్యక్షుడు



**ముత్తారం ఆగస్టు 14(జనంసాక్షి):** ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన కనిగంటి మొగిలి, తిరుపతి తల్లి కనిగంటి రాజమ్మ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మండల మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ముదిరాజ్ హాజరయ్యారు. రాజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సతీష్, గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపెల్లి కుమార్, బీసీసెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో నిర్మించిన రేకులషెడ్డు ప్రారంభం

**మల్లాపూర్, ఆగస్టు 14 (జనం సాక్షి):** మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తన తండ్రి కల్వకుంట్ల సుధాకర్ స్మారకార్థం సొంత నిధులతో నిర్మించిన రేకుల షెడ్డు ప్రారంభోత్సవం శుక్రవారం నిర్వహించారు. రిబ్బన్ కట్ చేసి, ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, పాఠశాల హెడ్మాస్టర్ వేముల శ్రీనివాస్, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, వీడీసీ చైర్మన్ జిల్ల ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఎన్నడ్ల రాములు, మాజీ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, వార్డు సభ్యుడు గొల్లపల్లి విజయ్, పాత దాంరాజ్‌పల్లి ఉపసర్పంచ్ ఇప్పపల్లి గణేష్, మాజీ సర్పంచ్ దండవేణి వెంకటరెడ్డి, వీడీసీ సభ్యులు అప్పన్ రెడ్డి, కృష్ణ, వెంకటగిరి, గంధం రాజేశం, మిట్టపెల్లి మహేష్, మొకు ప్రవీణ్, వంగ రాజేష్, ప్రశాంత్, సల్మాన్ ఖాన్, అధ్యాపకుల బృందం, గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో గుండ్లపల్లిని అగ్రగామిగా నిలుపుతా

- మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం
- 27 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ



**గన్నేరువరం, ఆగస్టు 14 (జనంసాక్షి):** గుండ్లపల్లి క్రాస్ రోడ్డు పంచాయతీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. గన్నేరువరం మండలం గుండ్లపల్లి క్రాస్ రోడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్‌తో కలిసి శాఖా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఈ గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఆ క్రమంలోనే వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రూ.30 లక్షలతో వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. తాజాగా సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు గల రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన సుమారు రూ.100 కోట్ల బిల్లులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంతో బకాయి బిల్లులు సర్దుబాటు చేసి త్వరలోనే సదరు కాంట్రాక్టర్‌తో తిరిగి పనులు ప్రారంభించేలా చూస్తానని చెప్పారు. అలాగే గన్నేరువరం మండల అభివృద్ధిపై కూడా పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు అన్ని వసతులతో సొంత భవనాలు నిర్మించడం జరుగుతుందని చెప్పారు. త్వరలోనే అన్ని హంగులతో పోలీసు స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య వసతులను మరింత విస్తరింపజేస్తామన్నారు. గుండ్లపల్లి క్రాస్ రోడ్డు పంచాయతీ భవన నిర్మాణానికి విలువైన స్థలాన్ని ఉచితంగా ఇచ్చి ఉదారత చాటుకున్న వంగల నర్సింహారెడ్డి, సులోచనమ్మ దంపతులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. వారికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండో విడతలో ఎంపికైన 27 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన ఒక దివ్యాంగునికి ప్రభుత్వం మంజూరు చేసిన త్రిచక్ర వాహనం (స్కూటీ)ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, ఎంపీడీవో, తహసీల్దార్ నరేందర్, గ్రామ సర్పంచ్ చింతల ఉమారాణి, పద్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, ముస్కు ఉపేందర్ రెడ్డి, మాతంగి అనిల్, అలువాల కోటి, జె.మన్మోహన్ రావు, సిహెచ్ శ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్, సురేందర్ రెడ్డి, న్యాత జీవన్, సంతోష్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మూడు రూట్లలో కొత్త బస్సు సర్వీసులు




**గన్నేరువరం, ఆగస్టు 14 (జనంసాక్షి):** ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మూడు మార్గాల్లో ప్రవేశపెట్టిన నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం గన్నేరువరం మండలం గుండ్లపల్లి వద్ద జెండా ఊపి ప్రారంభించారు. కరీంనగర్ నుంచి గన్నేరువరం, బెజ్జంకి మీదుగా హైదరాబాద్, కరీంనగర్ నుంచి గన్నేరువరం, కరీంనగర్ నుంచి బెజ్జంకి, రేపాక మీదుగా ఇల్లంతకుంటకు నడిచే బస్సు సర్వీసులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులతో కలిసి బస్సులో టికెట్ తీసుకొని కొంత దూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమైన విషయమన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌కు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, ఇతర ప్రయాణికులకు ఈ సర్వీసులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. గతంలో సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చేదని, దీంతో అధిక ప్రయాణ ఖర్చులు భరించాల్సి వచ్చేదని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులు అందుబాటులోకి రావడంతో ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, అందుబాటు ధరలో ప్రయాణించే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తోందని తెలిపారు. మూడు మార్గాల్లో బస్సులు నడిపేందుకు సహకరించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన బస్సు సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికుల ఆదరణను బట్టి భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు, అదనపు ట్రిప్పులు అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేస్తామని చెప్పారు. ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడం కూడా అభివృద్ధిలో ఒక ముఖ్యమైన భాగమని, మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు తనవంతు కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, ఆర్టీసీ కరీంనగర్-1 డిపో మేనేజర్ ఐ.విజయ మాధురి, అధికారులు పదాల రవీందర్, లక్ష్మయ్య, సంపత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, ముస్కు ఉపేందర్ రెడ్డి, మాతంగి అనిల్, జె.మన్మోహన్ రావు, సిహెచ్ శ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్, న్యాత జీవన్, సురేందర్ రెడ్డి, సంతోష్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలి

**మెట్ పల్లి ఆగస్టు 14(జనం సాక్షి):** కోరుట్ల శాసనసభ్యులు డా. కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న అర్హులైన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతూ మెట్ పల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెట్ పల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా అవసరమైన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలని వినతిపత్రంలో కోరారు. ధ్రువీకరణ పత్రాల జారీ ఆలస్యం కారణంగా వృద్ధులు, పేదలు, అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే సంజయ్ సూచనలతో బీఆర్ఎస్ నాయకులు తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన దరఖాస్తుదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను వీలైనంత త్వరగా అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మెట్ పల్లి పట్టణ నాయకులు పాల్గొని, పెన్షన్ దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోంది

- నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైఫల్యం
- ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు చేస్తాం: అందె స్వామి




**గంగాధర ఆగస్టు 14 (జనంసాక్షి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, చిగురుమామిడి మాజీ జెడ్పీటీసీ అందె స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మధురానగర్ ఎక్స్‌రోడ్డు చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సీపీఐ ప్రచార జాతా సభలో ఆయన మాట్లాడుతూ మూడు పర్యాయాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. విద్య, వైద్యాన్ని పేదలకు అందించడం లేదని, నిత్యావసర వస్తువులు, పప్పులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతోందని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతులను, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని, పోరాడి సాధించుకున్న హక్కులను కూడా హరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయకుండా రైతాంగాన్ని విస్మరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వ విధానాలపై మరిన్ని పోరాటాలు చేస్తామని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా తొమ్మిది రోజులుగా నిర్వహించిన ఈ ప్రచార జాతాకు సీపీఐ గంగాధర మండల కార్యదర్శి ఎస్.కె. మౌలానా ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జాతా కో-ఆర్డినేటర్లు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, నాగెల్లి లక్ష్మారెడ్డి, మహిళా సమాఖ్య నాయకులు బీర్ల పద్మ, కొట్టె అంజలి, ఏఐవైఎఫ్ నాయకులు బామండ్లపెల్లి యుగేందర్, సంతోష్ చారి, సీపీఐ నాయకులు బాకం ఆంజనేయులు, రమేష్, బీర్ల స్వాతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్‌నగర్‌లో విద్యుత్ అభివృద్ధి పనులు



**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి) ఆగస్టు 14:** సంతోష్‌నగర్ ప్రాంతంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు ప్రాంత సుందరీకరణకు దోహదపడేలా విద్యుత్ వ్యవస్థను ఆధునీకరిస్తున్నారు. ఇందులో భాగంగా సంతోష్‌నగర్ ప్రాంతంలో ఉన్న సింగిల్‌ఫేజ్ 25 కేవీఏ డీటీఆర్‌లను తొలగించి, ఇంప్రూవ్‌మెంట్ పనుల్లో భాగంగా 100 కేవీఏ డీటీఆర్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మెయిన్‌రోడ్ వెంట ఉన్న 8 మీటర్ల విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో 9.1 మీటర్ల పొడవైన స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఉన్న సింగిల్ లైన్ల స్థానంలో ఐదు లైన్ల విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, స్ట్రీట్ లైట్ల కోసం ప్రత్యేక విద్యుత్ లైన్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్ మరింత క్రమబద్ధంగా ఉండేలా, ఇంటికి సమీపంలోని విద్యుత్ పోల్ నుంచే సర్వీస్ వైర్‌ను అనుసంధానం చేసుకునే విధంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నారు. కొత్త డీటీఆర్‌లు, పొడవైన విద్యుత్ స్తంభాలు, ఐదు లైన్ల వ్యవస్థ, ప్రత్యేక స్ట్రీట్‌లైట్ లైన్ల ఏర్పాటుతో విద్యుత్ సరఫరా సామర్థ్యం మెరుగుపడటమే కాకుండా సంతోష్‌నగర్ ప్రధాన రహదారి, పరిసర ప్రాంతాలు మరింత క్రమబద్ధంగా, సుందరంగా మారుతున్నాయి. ఈ అభివృద్ధి పనులతో భవిష్యత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు అవకాశం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. ప్రాంత రూపురేఖలు మారుతూ సంతోష్‌నగర్ మరింత అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులను వేగంగా చేపడుతున్న ఎల్ఐ లింగారెడ్డి, శివ సంతోష్, ఏఎల్ఎం స్వామి, తిరుపతి, ఉస్మాన్-అశోక్, సుధాకర్ తదితర సిబ్బందితో పాటు విద్యుత్ అధికారులను స్థానికులు అభినందించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతులను మెరుగుపరుస్తూ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# వృద్ధాప్య, బీడీ పెన్షన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- హామీ మేరకు పెంచిన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి.
- మీ సేవ కేంద్రాల్లో ఆప్షన్లు అందుబాటులోకి తేవాలి: నల్లగాష హరీష్ యాదవ్

**జమ్మికుంట, ఆగస్టు 14 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్లు, బీడీ కార్మికుల పెన్షన్లను పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు నల్లగాష హరీష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు అవకాశం కల్పించినప్పటికీ, మీ సేవ కేంద్రాల సైట్‌లో వృద్ధాప్య పెన్షన్, బీడీ కార్మికుల పెన్షన్ దరఖాస్తులకు సంబంధించిన ఆప్షన్లు కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్న వృద్ధులు, బీడీ కార్మికులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లో కూడా వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లకు సంబంధించిన స్పష్టమైన కాలమ్ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వం నిజంగా వీరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందా? లేక మీ సేవ సైట్‌లో ఏదైనా సాంకేతిక సమస్య కారణంగా ఆప్షన్లు కనిపించడం లేదా? అనే విషయాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు, వయోభారంతో జీవనం సాగించేందుకు ఇబ్బందులు పడుతున్న వృద్ధులు పెన్షన్లపై ఆశలు పెట్టుకున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయకుండా, అర్హులైన ప్రతి వృద్ధుడు, ప్రతి బీడీ కార్మికుడికి పెంచిన పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్ల దరఖాస్తులపై ఉన్న సందిగ్ధతను వెంటనే తొలగించి, మీ సేవ కేంద్రాల్లో సంబంధిత ఆప్షన్లను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, పెంచిన పెన్షన్లను అర్హులైన వారికి తక్షణమే మంజూరు చేయాలని నల్లగాష హరీష్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.




# గీతన్నల చైతన్య యాత్రను విజయవంతం చేయాలి



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 14, (జనం సాక్షి):** కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న 'గీతన్నల చైతన్య యాత్ర'ను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ నుంచి చిగురుమామిడి మీదుగా సర్వేపేట వరకు బస్సు యాత్ర కొనసాగుతుందని తెలిపారు. యాత్రలో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రంలో బహుజన వీరుడు, బహుజన రాజ్య స్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు పేర్కొన్నారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని తిరుపతి గౌడ్ డిమాండ్ చేశారు. ప్రతి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి (టీసీఎస్) ఐదు ఎకరాల భూమిని కేటాయించి, తాటి, ఈత వనాలను విస్తృతంగా పెంచి సంరక్షించాలని కోరారు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మరణించిన లేదా శాశ్వతంగా వికలాంగులైన గీత కార్మికుల కుటుంబాలకు చెల్లించే ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద రహితంగా కల్లు గీసేందుకు కార్మికులకు ఆధునిక మోటారు పరికరాలను అందించాలని, అర్హులైన ప్రతి గీత కార్మికుడికి వయోపరిమితితో సంబంధం లేకుండా పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. గీత కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఈ చైతన్య యాత్రలో జిల్లాలోని గీత కార్మికులు, గౌడ బంధువులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తాళ్లపల్లి తిరుపతి గౌడ్ కోరారు.

## మంథని ఆసుపత్రిలో విధుల్లో చేరిన జనరల్ సర్జన్



**మంథని, ఆగస్టు 14, (జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లా మంథని ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వారా నూతన నియామకాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో శుక్రవారం జనరల్ సర్జన్ డాక్టర్ నికీల్ తేజ విధుల్లో చేరారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టీవీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంథని పట్టణ, పరిసర మండలాల ప్రజలు తరచుగా ఎదుర్కొనే అపెండిసైటిస్, పిత్తాశయంలో రాళ్లు, పిత్తాశయం వాపు, ఇంగ్వైనల్ హెర్నియా, గజ్జల్లో హెర్నియా, బొడ్డు హెర్నియా, పొట్ట గోడ ఇన్సిషనల్ హెర్నియా, పైల్స్, మొలలు, ఫిషర్, మలద్వారం చీలిక, ఫిస్టులా, భగందరం, మలద్వారం చుట్టూ చీము గడ్డ, పైలోనైడల్ సైనస్, హైడ్రోసీల్, రొమ్ములో గడ్డలు, రొమ్ములో చీము గడ్డ, లైపోమా, కొవ్వు గడ్డ, సెబేషియస్ సిస్ట్, చర్మం కింద గడ్డ, శరీరంలో చీము గడ్డలు, అబ్సెస్, డయాబెటిక్ ఫుట్ పుండ్లు, పేగుల అడ్డంకి, పేగుకు రంధ్రం పడటం, పెరిటోనైటిస్ సంబంధిత శస్త్రచికిత్సలను లాప్రోస్కోపిక్ సర్జరీలను మంథని ఏరియా ఆసుపత్రిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నచో సూపరింటెండెంట్ సెల్ నంబర్ 9885808589ను సంప్రదించాలని కోరారు.

# అంగన్‌వాడీ ఉద్యోగాల భర్తీలో ఎస్సీ రిజర్వేషన్లపై నిరసన




**సైదాపూర్ ఆగస్టు 14 (జనం సాక్షి):** సైదాపూర్ మండలంలోని నూతన బస్టాండ్ ఆవరణలో దుద్దెనపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ మహిళలు ఇటీవల వెలువడిన అంగన్‌వాడీ ఉద్యోగాల భర్తీలో ఎస్సీ రిజర్వేషన్లలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో జనాభా ప్రతిపాదన ప్రకారం ఎస్సీ మాదిగ కులానికి చెందిన జనాభా ఉన్నప్పటికీ, రోస్టర్ పద్ధతి అనే సాకుతో మాదిగలకు రావాల్సిన అంగన్‌వాడీ ఉద్యోగాలను మాల సామాజిక వర్గానికి చెందిన మహిళలకు నోటిఫికేషన్ ఇచ్చి మాదిగ మహిళలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన మాదిగ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సుందరగిరి వెంకన్న ఆలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ కమిషనర్



**ఆగస్టు 14(జనంసాక్షి): కరీంనగర్** జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని కరీంనగర్ దేవాదాయ,ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం నవీనాచార్యులు ఆమెకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు.ఈ సందర్భంగా సహాయ కమిషనర్ శ్రీమతి సుప్రియ మాట్లాడుతూ సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యంగా ఆలయ కళ్యాణ మండపం నిర్మాణంతో పాటు,కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణం గురించి అలాగే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టే ఇతర అభివృద్ధి పనులకు సహకరిస్తానని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్తామని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత, దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన అంశాలను సహాయ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

## ఈనెల 21న మహా నిరసన పాదయాత్ర విజయవంతం చేయండి



**గన్నేరువరం,ఆగస్టు14(జనంసాక్షి)** గన్నేరువరం మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు పనులు, కల్వర్టు పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 21న మహా (నిరసన) పాదయాత్ర విజయవంతం చేయాలని మండల ప్రజలకు,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాజీ జడ్పీటీసీ మడుగుల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గన్నేరువరం మండల కేంద్రం నుండి గుండ్లపల్లి వరకు పాదయాత్ర ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుడెల్లి ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ప్రభాకర్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాత సుధాకర్,మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ గొల్లపల్లి రవి, బీఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు చింతల రవి, సింగిల్ విండో డైరెక్టర్ బోయిని అంజయ్య, చాకలివానిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని బాలయ్య, మాజీ సింగల్ విండో డైరెక్టర్ కొట్టే భూమయ్య,గ్రామ నాయకులు నాయకులు బొడ్డు బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో 100 మీటర్ల జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**బోధన్, ఆగస్టు 14 ( జనంసాక్షి ) :** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేశ ఐక్యతను చాటేందుకు 100 మీటర్ల భారీ జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమంను శుక్రవారం బోధన్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బిజెపి బోధన్ నియోజవర్గ ఇంచార్జి వడ్డీ మోహన్ రెడ్డి మాట్లడుతూ, ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేడుస్వతంత్ర స్వేచ్ఛ వాయులు నేటితరం పిలుస్తున్నారు, కావున దేశ యువత దేశ ప్రజలు వారిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశ రక్షణలో మనం సైతం ముందుండి భారతదేశ గౌరవ ప్రతిష్టలు పెంచేలా దేశ ప్రజలందరూ కలిసి స్వతంత్ర దినోత్సవ పండగను జరుపుకోవాలన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇచ్చిన సందర్భంగా ప్రతి భారతీయుడు గర్వంగా తన ఇంటిపైన ఆగస్టు 15 నాడు జాతీయ జెండాను ఎగురవేసి స్వతంత్ర దినోత్సవం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు రంగారావు ,గొడుగు ధర్మపురి, గుంత గంగాధర్, రాజులదేవి పవన్ కుమార్, హన్మండ్లు చారి,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ అరవింద్, కార్యదర్శి దేవకాటే శివరాజ్, దీజేవీ పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, పార్టీ నాయకులు పప్పుల వేణు,శ్రీకాంత్, దుర్గా ప్రసాద్, గడ్డం శ్రీనివాస్, మహేష్, కస్ప లింగం, అనీల్ , పడాల శ్రీను, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపైకి వచ్చిన తుమ్మచెట్టు కొమ్మలు తొలగింపు

**కమాన్‌పూర్, ఆగస్టు 14, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్లాంనగర్ నాలుగో వార్డులో రోడ్డుపైకి వాలిన తుమ్మ చెట్టు కొమ్మలతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఉపసర్పంచ్ సమస్యను సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తో చర్చించారు. స్థానికులు, వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చెట్టు కొమ్మలను తక్షణమే తొలగించాలని సర్పంచ్‌ను కోరారు.


స్పందించిన సర్పంచ్ గ్రామపంచాయతీ సిబ్బందికి

వెంటనే చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని సూచించారు. సర్పంచ్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది శుక్రవారం మధ్యాహ్నం రోడ్డుపైకి వచ్చిన తుమ్మ చెట్టు కొమ్మలను తొలగించారు. తొలగింపు పనులను ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్ దగ్గరుండి పర్యవేక్షించారు. కొమ్మలు తొలగించడంతో రహదారిపై రాకపోకలకు ఏర్పడిన ఇబ్బందులు తొలగిపోయాయి. సమస్యను వెంటనే పరిష్కరించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సుందరగిరిలో దొంగల హల్ చల్

**చిగురుమామిడి ఆగస్టు 14 (జనంసాక్షి):**మండల పరిధిలోని సుందరగిరి గ్రామంలో గురువారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.తాళం వేసి ఉన్న రెండు ఇండ్లను టార్గెట్ చేసిన దుండగులు భారీగా నగదు,నగలను దోచుకెళ్లారు. బాధితులు దేవులపల్లి జ్యోతి,శ్రీమూర్తి వెంకట ముత్యంలు ఇద్దరు తాళం వేసి బంధువుల ఇండ్లకు వెళ్లిన సమయాన్ని చూసిన దొంగలు తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు.శ్రీమూర్తి వెంకట ముత్యం బీరువాలో భద్రపరిచిన సుమారు 80తులాల వెండి కాళ్ల కడియాలు,15వేల నగదును ఎత్తుకెళ్లినట్లు చెప్పారు.జ్యోతి ఇంటిలోని బీరువాలో ఉన్న ఒకతులం బంగారం,50వేల నగదును అపహరించుకు పోయి నట్లు ఆవేదన వ్యక్తం



చేశారు.ఉదయం గమనించిన బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై జగదీశ్వర్ తన సిబ్బంది,స్పెషల్ టీంతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. దొంగతనం జరిగిన తీరును క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ తో రంగంలోకి దిగి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు.బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని,దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపార ు.గ్రామంలోని రెండు పక్క పక్కన గల ఇండ్లలో ఈ భారీ చోరీ జరగడంతో సుందరగిరి గ్రామస్తులు ఒక్కసారిగా భయాం దోళనకు గురవుతు న్నారు .సంఘటన స్థలాన్ని పోలీసులతోపాటు సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డిలు పరిశీలించి బాధితులకుధైర్యాన్ని చెప్పారు.దొంగతనాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలనిసూచించారు.

## బీడీ కార్మికుల పెన్షన్ కు అవకాశం ఇవ్వాలని కోరుతూ

**ఎడపల్లి, ఆగస్టు 14 ( జనంసాక్షి ) :** రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకంలో బీడీ కార్మికుల జీవన భృతికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా భవన్ మరియు రాష్ట్ర సెక్రటేరియట్ లో శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్, టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే.సూర్యం, ఎస్.ఎల్ పద్మ, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు కే.రాజన్న, అరుణ్ కుమార్ రాష్ట్ర నాయకులు రాజేశ్వర్, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ సైకాలజిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 14 (జనం సాక్షి)సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో శుక్రవారం నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో సైకాలజిస్ట్ కె. పున్నంచందర్‌కు "బెస్ట్ సైకాలజిస్ట్ ఆఫ్ ది ఇయర్" అవార్డు లభించింది.మానసిక ఆరోగ్య రంగంలో అందిస్తున్న సేవలు, కౌన్సెలింగ్ ద్వారా చేనేత, పవర్ లూమ్ కార్మికుల ఆత్మహత్యల నివారణ కోసం గత 16 సంవత్సరాలుగా చేస్తున్న కృషిని అభినందిస్తూ ప్రజలకు చేస్తున్న అవగాహన కార్యక్రమాలు, సామాజిక సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ సంస్థ జాతీయ అధ్యక్షుడు కొప్పుల విజయకుమార్, జాతీయ ఎస్.సి. కమిషన్ మాజీ సభ్యులు కె. రాములు,




విమెన్ సేఫ్టీ తెలంగాణ వింగ్ సురేఖ చేతుల మీదుగా పున్నం చందర్ అవార్డును అందుకున్నారు.అదేవిధంగా హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలో విశేషమైన సామాజిక సేవలు అందిస్తున్న అలువాల ఈశ్వర్‌కు బెస్ట్ నేషనల్ సోషల్ సర్వీస్ అవార్డును అందజేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్న గడ్డం దినకర్‌కు మెడికల్ అండ్ హెల్త్ విభాగంలో అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షు డు డాక్టర్ మోత్కూరి రామచందర్ తో పాటు పలు సంఘాల ప్రతినిధులు, సభ్యులు పున్నం చందర్, అలువాల ఈశ్వర్, గడ్డం దినకర్‌లను అభినంది ంచారు .మానసిక ఆరోగ్యం, సామాజిక సేవ, గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ముగ్గురికి ఒకే వేదికపై అవార్డులు లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హుజురాబాద్, ఆగస్టు 14 (జనం సాక్షి)** :హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 26 వ వార్డు లో శుక్రవారం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని మామిండ్ల వాడ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్లు సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక పాత వెంకటేశ్వర టాకీస్ లో సిబ్బంది పరీక్షలు నిర్వహించి, వర్షాకాలం సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి చుట్టూ ప్రక్కల చెత్త చెదారం లేకుండా చూడడం పరిసరాలు శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని డాక్టర్ జరీనా పేర్కొన్నారు. మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధుల పట్ల సూచనలు ఇవ్వడం జరిగింది. బీపీ, షుగర్ టెస్టులు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధుకర్ నేతృత్వం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు లోని 35 మందికి పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య, హెల్త్ అసిస్టెంట్ లు వసంత, సత్తయ్య, ఆశ కార్యకర్త లు అలివేణి, భాగ్య లు పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లా పై శ్రావణ సందడి షురూ

**ఆగస్టు 14, ( జనంసాక్షి )** :దుర్గం అద్భుత కళా సంపదకు నిలువెత్తు నిదర్శనం నాటి శిల్పుల నైపుణ్యానికి తార్కాణం ఆహ్లాదపరిచే ప్రకృతి రమణీయ దృశ్యాలు ఓవైపు ఉల్లాసాన్ని పంచే సెలయేటి గలగలలు అబ్బురపరిచే కళాఖండాలు మరోవైపు రాజుల ఏలుబడిలో శతాబ్దాల చరిత్ర కలిగిన పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలోని రామగిరి ఖిల్లా ప్రాచీన కళావైభవాన్ని చాటుతూ నేటికీ పర్యాటకులను అలరిస్తూ విరాజిల్లుతోంది. కాకతీయుల కాలం శిల్ప కళాపోషణకు పెట్టింది పేరుగా ఉండేది వీరి పాలనలో నే రామగిరి దుర్గం పై అపురూప కట్టడాలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది లక్ష్మణుడు, ఆంజనేయుడితోపాటు సీత సమేతుడైన శ్రీరామచంద్రుడు వనవాస సమయంలో రామగిరి దుర్గం పై విడిది చేసినట్లు స్థానికులు కథలు కథలుగా చెబుతారు. దీంతో రామగిరి ఖిల్లా పర్యాటక కేంద్రంగానే కాక ఆధ్యాత్మిక కేంద్రంగానూ భాసిల్లుతోంది. 200 రకాలకు పైగా వనమూలికలను కలిగి ఉన్న ఈ ఖిల్లా ఆయుర్వేద వైద్యానికి మూలకేంద్రంగా పేరొందింది. చారిత్రాత్మక నేపథ్యంతో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొని తెలంగాణ ప్రాంతంలో విశిష్టమైన పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన రామగిరి మండలం రత్నపూర్ బేగంపేట పరిధిలోని రామగిరి వారి నుండి మహమ్మదీయులు వశపరచుకుని



నైజాం కాలం వరకు పాలించినట్లు చరిత్ర చెబుతోంది. అప్పట్లో రామగిరి కోటకు ఇరువైపులా 9 ఫిరంగులు 40 తోపులు ఉండేవి కాలక్రమంలో వాటి సంఖ్య కుదించుకుపోయింది. ప్రస్తుతం కేవలం ఒక్క ఫిరంగి మాత్రమే ఉంది చర్యలు చేపడుతున్నారు. రామగిరి కిల్లా పై రోప్ వే, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కలిసి వినతి పత్రాలను సమర్పించడం జరిగింది. శ్రావణ మాసంలో పర్యాటకుల సందడివర్షాకాలంలో పచ్చదనం పరచుకోవడంతో శ్రావణ మాసంలో రామగిరి ఖిల్లాపై పర్యాటకుల సందడితో ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. రామగిరి చరిత్ర వెలుగులోకి వచ్చిన విధం ..రామగిరి చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి పలు రచయితలు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి రామగిరి చరిత్రను పుస్తక రూపంలో లో ప్రచురించారు రామగిరి కిల్లా పై రోప్ వే, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కలిసి వినతి పత్రాలను సమర్పించడం జరిగింది.

# మంథనిలో మాదిగ జేపీసీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**మంథని, ఆగస్టు 14, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లామంథని పట్టణంలోని బి.ఎస్. బ్యాంకెట్ హాల్ లో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం మాదిగల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాదిగ మహాశక్తి కోర్ కమిటీ సభ్యులు ఆసంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. మాదిగలు విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఇంకా అనేక రంగాల్లో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలు చైతన్యవంతులు కావాలని, "మన ఓటు మనదే" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా మాదిగలకు అవకాశాలు ఇవ్వని పార్టీలను ఓడించే దిశగా సమాజం నడవాలని అన్నారు. మాదిగలు సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నామని, అందరం ఒక్కటిగా ఉండి మన బలాన్ని మన అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ పంచాయతీ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు మాదిగల ఓటు మాదిగ అభ్యర్థికే పడేలా సమాజాన్ని మేల్కొలపడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. త్వరలో మంథనిలో 'మాదిగల అలై బలై' కార్యక్రమాన్ని నిర్వహించి మన బలాన్ని చాటుతామని, ఆ కార్యక్రమానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల గట్టయ్య, కన్నూరి రాజబాపు, మంథని లక్ష్మణ్, కన్నూరి బాపు, వేల్పుల పోషం, బూడిద తిరుపతి, కాసిపేట సాంబయ్య, దేవల్ల విజయ్, కొయ్యల రాజమల్లు, కరుణ కృష్ణ, మంథని లింగయ్య, శ్రీకాంత్, రమేష్, బానేష్, శేఖర్, ప్రభాకర్, రమేష్, రామన్న, రాజేశ్వర్, ఓదెలు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలు మానుకోవాలి



**సిరిసిల్లలో ఆగస్టు 14, (జనంసాక్షి)** నిన్నటి రోజు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాట్లాడిన తీరు సరైంది కాదని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పేర్కొన్నారు. సిరిసిల్లలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులే వెంగళ వెంకటేశం అనే నేత కార్మికుడిని హత్య చేసి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీని కానీ, కేటీఆర్ ను గానీ విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీ నేతలకు లేదన్నారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం జరిగిన నేరెళ్ల సంఘటనకు కేటీఆర్ కు సంబంధం లేదన్నారు. హత్య చేసింది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తేనని, తెలిశాకే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. మరోసారి కేటీఆర్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు మాట్ల మధు, మ్యాన రవి, గెంట్యాల శ్రీనివాస్, బత్తుల వనజ, లింగంపల్లి సత్యనారాయణ, కూర దేవేందర్, గడ్డం భాస్కర్, అడ్డగట్ల బాలకిషన్, సబ్బని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల యాదిలో గీతన్నల చైతన్య రథయాత్ర

**బోధన్, ఆగస్టు14( జనంసాక్షి )** అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర రాష్ట్రవ్యాప్త యాత్రలో భాగంగా శుక్రవారం బోధన్ చేరుకుంది. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ, కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, యాత్ర గీతా కార్మికుల సమస్యలపై పోరాడుతుందని అన్నారు. ఈరోజు ప్రభుత్వం కల్లుగీత వృత్తిని నిర్వీర్యం చేస్తుందని, మరోవైపు మద్యపానాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. దీనివల్ల కల్లుగీత కార్మికుల ఉపాధి కోల్పోతూ వృత్తికి దూరమవుతున్నారని, చేతి వృత్తులను రక్షించాల్సిన ప్రభుత్వం తమ లాభాల కోసం రూపుమాపే ప్రయత్నం చేయడం సరికాదని విమర్శించారు. కల్లుగీత వృత్తిని రక్షించాలని వారికి చేయూత కల్పించాలని లక్ష్యంతో ఈ రథయాత్ర రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందని అన్నారు. అలాగే వృత్తిరక్షణ కోసం పోరాడి ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకుంటూ ఈ యాత్ర జరుగుతుందని అన్నారు. నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గీత వృత్తి రక్షణకు బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు అలాగే వృత్తిలో చనిపోయిన గీత కార్మిక కుటుంబాలకు పది లక్షల ఎక్స్ గ్రేషియా




చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు అలాగే టిఎఫ్టి సొసైటీ, లైసెన్సులను కొత్తగా ఇచ్చి ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. అలాగే కళ్ళు గీత వృత్తి ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రత్యేక రుణాలు ఇవ్వాలని అన్నారు. ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీ కి 10 ఎకరాల భూమి టి ఎఫ్ టి కి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కల్లుగీత వృత్తి రక్షణకు సమగ్ర చట్టాన్ని తయారు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కల్లును మత్తు పానీయాల జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకట్ నరసయ్య, ఉప్పలయ్య, వెంకన్న, రమేష్ గౌడ్, బుర్ర సుధాకర్, పాలకూరి జగన్ గౌడ్, రాజేష్ బక్క నాగేశ్వరరావు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జె శంకర్ గౌడ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జంగం గంగాధర్, ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి ఏషాల గంగాధర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పెద్ది వెంకట రాములు, జిల్లా అధ్యక్షులు కొయ్యాలి నరసింహులు, జిల్లా నాయకులు శ్రీరామ్ గౌడ్, టిసిఎస్ అధ్యక్షులు పిల్లకుంట్ల గంగాధర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, రవీందర్ గౌడ్, సాయగౌడ్, శోభన శ్రీనివాస్ గౌడ్ బక్క రామాగౌడ్, సిద్దిరాములు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సాయిబాబా గౌడ్, సదాశివ గౌడ్, భూమా గౌడ్, సత్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ

**ముస్తాబాద్ ఆగస్టు 14 (జనం సాక్షి)**నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును కాపాడాలని డి ఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు మార్వాడి సుదర్శన్ పేర్కొన్నారు. సిపిఐ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఎగువ మానేరు ప్రాజెక్టును సందర్శించి మీడియాతో మాట్లాడారు. ముస్తాబాద్,గంభీరావుపేట మండలాలకుజీవనాడిగా ఉన్న నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని మార్వాడి సుదర్శన్ డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.1946 నుంచి 1951 మధ్య నిర్మాణం పూర్తైన ఈ ప్రాజెక్టు గత 70--75 ఏళ్లలో సరైన సంరక్షణ లేక దెబ్బతిందని తెలిపారు.మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడికతీత చేపట్టామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, నర్మాల ప్రాజెక్టులో ఇప్పటికీ భారీగా పూడిక పేరుకుపోయిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పరిస్థితిలో మార్పు లేదని అన్నారు. స్థానిక ప్రజలు, జేఏసీ నర్మాల బచావో' ఉద్యమకారులు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని



పేర్కొన్నారు. 2.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు, పూడిక కారణంగా ప్రస్తుతం కేవలం 1.2 టీఎంసీలకే పరిమితమైందని తెలిపారు. మెట్ట ప్రాంతాలైన ముస్తాబాద్,గంభీరావుపేట మండల రైతులకు ఈ ప్రాజెక్టు వరప్రసా దమని చెప్పారు.ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతులు చేపట్టాలని కోరారు. ప్రాజెక్టులో గేట్లు లేకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం మరింత తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సుమారు 22 నుంచి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఈ ప్రాజెక్టు, తాగునీరు సాగునీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.నర్మాల ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని, ఇందుకోసం ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించి సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తామని, అవసరమైతే ప్రతినిధి బృందంతో కలిసి నేరుగా ముఖ్యమంత్రిని కలుస్తామని తెలిపారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఎల్లంపల్లి, మిడ్ మానేరు, కొండపోచమ్మ ప్రాజెకులతో అనుసంధానం ద్వారా నర్మాల ప్రాజెక్టుకు శాశ్వత నీటి సరఫరా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి జలాలను అనుసంధానం చేయడం ద్వారా దీర్ఘకాలిక పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు.నర్మాల ప్రాజెక్టు ను కాపాడేందుకు సీపీఐ కంకణం కట్టుకుందని, చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని మార్వాడి సుదర్శన్ స్పష్టం చేశారు. పర్యావర సందర్భంగా ణ కార్యకర్త ఉమేష్ రావు, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్, నాయకులు చాకలి రమేష్, ఆకుల రాజారాం, జి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి

**మల్యాల ఆగస్టు 14 (జనం సాక్షి)**మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన వంగల విజయ్ కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్ గ్రేషియాను తక్షణమే అందించాలని శుక్రవారం హైదరాబాద్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో మృతుడి భార్య మమత అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు. బ్రతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లిన విజయ్ మృతితో తమ కుటుంబం జీవనాధారం కోల్పోయి వీధిన పడిందని,ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా




ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి,మెంబర్ చెన్నమనేని శ్రీనివాస్ రావు, ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి బాధిత కుటుంబానికి ప్రభుత్వం పరిహారాన్ని త్వరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారని మృతుడి కుటుంబం తెలిపారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరి సహకారం అవసరం



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి) :** కిమ్స్ కాలేజీలో పోలీస్ ఈగల్ టీం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమశాఖ తరఫున అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఈగల్ టీం డీఎస్పీ ఉపేందర్ తో హాజరై మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ ద్వారా మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని వారు సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కోరారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం డీఎస్పీ ఉపేందర్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, కిమ్స్ కాలేజ్ వైస్ చైర్మన్ సాకేత్ రామారావు, మిషన్ వాత్సల్య సిబ్బంది సాదినేని రమేష్, స్వప్న, 3టౌన్ సీఐ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# సాలూర మండలంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**బోధన్, ఆగస్టు 14 ( జనంసాక్షి ) :**మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాలూర మండల కేంద్రంలో, సాలూర-1 అంగన్వాడీ కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సాలూర జిల్లా పరిషత్ విద్యార్థులతో మానవహారంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నందిని వైద్య మాట్లాడుతూ, జాతీయ జెండా ప్రాధాన్యత, దేశభక్తి, జాతీయ ఐక్యత మరియు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలపై విద్యార్థులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిపై తివర్ణ పతాకాన్ని ఎగురవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ జెండా పట్ల గౌరవాన్ని ప్రతి ఒక్కరు చాటాలని సీడీపీఓ నందిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ నందిని, ఎంఈఓ మంజుష, సూపర్వైజర్ గంగావేణి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ స్వప్న, కవిత, పుష్ప, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా రవీందర్ నియామకం



**పెద్ద కొడప్గల్ ఆగస్ట్ 14 (జనంసాక్షి):** ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కాటేపల్లి గ్రామానికి చెందిన సర్వగల రవీందర్ నియమితులయ్యారు. శుక్రవారం జాంబవంత మాదిగ దండోరా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రవీందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి నుంచి జిల్లా అధ్యక్ష పదవికి నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు మాదిగ జాతి కోసం నిరంతరంగా కష్టపడతానని చీఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్  అంబయ్య, పర్వయ్య సాయిలు రాజు యాదవరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద వాల్గొట్ గ్రామంలో విద్యా వాలంటీర్లనియామకం



**సిరికొండ, ఆగస్టు 14 (జనం సాక్షి):** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం పెద్ద వాల్గొట్ గ్రామంలోని ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా కొన్ని సబ్జెక్టులు బోధించడం కష్టంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామ అభివృద్ధి కమిటీ (ఎణజ) మరియు గ్రామ పంచాయతీ సంయుక్తంగా ముందుకు వచ్చి విద్యా వాలంటీర్లను నియమించినట్లు విడీసీ చైర్మన్ తలకట్ల సాగర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం, పాఠశాల నిర్వహణలో సహకారం అందించడం వంటి అంశాల్లో వీడీసీ కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి వాలంటీర్‌కు నెలకు రూ.5,000 చొప్పున  వేతనం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి నెల వేతనాన్ని వీడీసీ చైర్మన్ తలకట్ల సాగర్ రెడ్డి మరియు కార్యదర్శి పోతుగంటి రాజేందర్ చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠ్యాంశాలు సజావుగా కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ఇల్లంతకుంట, ఆగస్టు 14 (జనంసాక్షి):** పొత్తూరు గ్రామ శివారు బిక్కవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఇల్లంతకుంట పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు రైడ్ నిర్వహించారు. ఈ రైడ్ లో పొత్తూరు గ్రామానికి చెందిన సందని శ్రీనివాస్ ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పట్టుబడ్డాడు. దీంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఇల్లంతకుంట ఎస్సై జి. లక్పత్తి తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# వీణవంకలో పోలీసుల నాకా బంధీ

### రాత్రి 9 గంటల నుండి11 గంటల వరకు సాగిన వాహనాల తనిఖీలు




**వీణవంక ఆగస్టు14 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో గురువారం రాత్రి జమ్మికుంట రూరల్ సిఐ పులి వెంకట్,ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో,ముందస్తుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు నాకాబంధీ నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ నేరాల నివారణతో పాటు రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వీణవంక పోలీసులు గురువారం విస్తృత తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలోని ఆయా మండలాలకు పోయే ప్రధాన రహదారులు జమ్మికుంట,కేశపట్నం, హుజురాబాద్,వెళ్లే క్రాస్ రోడ్ల వద్ద రహదారిపై పోలీసులు బార్కెట్లు ఏర్పాటు చేసి వాహనాలను నిలిపి ముమ్మురంగా నాకా బంది నిర్వహించారు వాహనాల సరైన ధ్రువపత్రాలు ఎలాంటి అనుమతులు లేకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి వారికి జరిమానా విధించారు. ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రయాణాల్లో తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. అనుమానస్పదంగా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారు కోరారు. ఈ నాకా బందిలో తనిఖీలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, లైసెన్సులు, వాహనాల పేపర్స్ గమనిస్తూ,వివిధ వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రత్యేక తనిఖీలలో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్,వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ,ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతి కుమార్ ,ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్స్ ,కొమురయ్య కానిస్టేబుల్స్,హోంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ నిర్వాహకులకు సన్మానం



**కరీంనగర్‌టౌన్,ఆగస్టు14(జనంసాక్షి)**ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కరీంనగర్, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హనుమకొండ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 40 రోజుల ఉచిత ఆన్‌లైన్ ఎం.కామ్ కోచింగ్ విజయవంతమైంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన 20 మంది అనుభవజ్ఞులైన అధ్యాపకులు శిక్షణ అందించారు. ఈ కోచింగ్‌లో శిక్షణ పొందిన విద్యార్థుల్లో రాష్ట్రస్థాయిలో 1వ, 5వ ర్యాంకులతో పాటు టాప్-100లో ఏకంగా 18 మంది ర్యాంకులు సాధించడం విశేషమని నిర్వాహ కులు తెలిపారు. ఈ సందర్భంగా కోచింగ్ కన్వీనర్ డా. బూర్ల నరేష్, కో-కన్వీనర్ డా. కాంపల్లి అర్జున్‌లను శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ మాటాడుతూ ప్రభుత్వ కళాశాలలు ప్రతిభావంతులైన పేద గ్రామీణ విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందించి ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించాలన్నారు. ఎస్.ఆర్.ఆర్. కళాశాల నిర్వహించిన ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ఆదర్శప్రాయమని అభినంది ంచారు. కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి టి. రాజయ్య, అధ్యాపకులు డా. ఎం. మల్లారెడ్డి, డా. ఆర్. రామకృష్ణ, డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, డా. హర్‌జోత్ కౌర్, శిరీష, అరవింద్ తదితరులు పాల్గొని నిర్వాహకులు, రిసోర్స్ పర్సన్స్, ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం



**ఎడపల్లి, ఆగస్టు 14 ( జనంసాక్షి ) :** దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా చిలుక రవి పాలకవర్గ సభ్యులుగా పలువురు శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్ల రామ్మోహన్ ల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. మొదట ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుజాత రెడ్డి ఆలయ కార్య నిర్వహణ అధికారి గింజుపల్లి వేణులు చైర్మన్ చిలుక రవి కుమార్, పాలకవర్గ సభ్యులు గాయక్ వాడ్ మోహన్, బల్ల పసుల నర్సారెడ్డి, ఉడుత గంగాధర్, జింక లక్ష్మీ, సవాలే సంజయ్, మెట్టు రాజు ల చే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీకి నూతన చైర్మన్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగిందన్నారు. అయితే నూతన కమిటీ భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని వారి కృషికి మా సహకారం ఎల్లప్పుడూ తోడు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా దాతల సహకారంతో కోనేరు అభివృద్ధి ఆలయ గిరి ప్రదక్షణ వంటి పనులను త్వరితగతన చేయడంతో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, చైర్మన్ పాలకవర్గం భక్తుల సూచనలు పాటించి ముందుకు సాగాలని పులి శ్రీనివాస్ కోరారు. ఆలయ కమిటీ చైర్మన్ చిలుక రవి మాట్లాడుతూ, తన చిరకాల కోరికా పదహారేండ్ల తరువాత నేడు నెరవేరిందని అయితే గతంలో తనకు వయసు సరిపోలేదని చైర్మన్ పదవి దక్కలేదని ఆ సమయంలో మంత్రిగా సుదర్శన్ రెడ్డి ఉన్నాడని అయితే ప్రస్తుత సైతం బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హయాంలోనే తాను లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యత చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అయితే తనకు పదవి అందించే విషయంలో సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్ల రామ్మోహన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం అవసరమైతే తన సొంత నిధులు అందిస్తానని అంతేగాని అవినీతికి తావివ్వకుండా తనతో పాటు పాలకవర్గ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జానకంపేట్ సర్పంచ్ సుంచనకోట అనురాధ అనురాధ కిషన్, ఉపసర్పంచ్ నీలం కృష్ణ, తానాకలాన్ సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజు గౌడ్, ధర్మారం సర్పంచ్ సుండు కిషన్, పోచారం సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరంటి లింగం, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరుటూరి సత్యనారాయణ, ఆత్మ చైర్మన్ కృష్ణ,  నాయకులు తాళ్ల విజయ్ కుమార్ గౌడ్, తాహెర్, కిషోర్, జింక లింగం,, పోతన్న, ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

**భీంగల్ టౌన్, ఆగస్టు 13(జనం సాక్షి)**పాఠశాల విద్య బోధనలో నెలకొన్న తీవ్రమైన సమస్యలను, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి, భీంగల్ తహసిల్దార్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూ.పి.ఎస్.సి నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ విద్యారంగంలో అస్పష్టమైన, అసంబద్ధమైన నిర్ణయాల వల్ల గందరగోళం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బోధనేతర, ఆన్‌లైన్ పనులు, పాఠశాల సమయాల్లో నిరంతర శిక్షణల వల్ల ఉపాధ్యాయులు తరగతి గది బోధనకు దూరమవుతున్నారని తెలిపారు. పి.ఆర్.సి నివేదికను వెంటనే తెప్పించుకుని 01.07.2023 నుండి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 విడతల డీఏ లను తక్షణమే విడుదల చేయాలని, అలాగే 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ ఆప్షన్ ఇవ్వాలని,సీపీఎస్ ను రద్దు చేసి, ఓపీఎస్ ను పునరుద్ధరించాలని తెలిపారు.పాఠశాలల మూసివేత చెల్లింపు 27 వేల నుండి 4 వేలకు కుదింపు ఆలోచనను విరమించుకోవాలని, జిఓఎంఎస్ నెంబర్ 25 ను సవరించి ప్రతి



పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ఆగస్టు 15 లోపు విడుదల చేయాలని, ఈహెచ్.సి.టీ ని బలోపేతం చేసి ఉపాధ్యాయులు, ఉద్యోగులందరికీ మెరుగైన ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం బేసిక్ పే వర్తింపజేయాలని, జిఓ 317 వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వెంటనే వారి స్వంత జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఈ డిమాండ్లపై తక్షణమే స్పందించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఆగస్టు 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో భారీ ధర్నాలు, ఆగస్టు 29వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో వేలాదిమంది ఉపాధ్యాయులతో నిరసన ప్రదర్శన,ఆ తర్వాతి దశలో అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా "ఛలో అసెంబ్లీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.యూ.టీ.యఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.మల్లేష్, డి.టీ.యఫ్ జిల్లా నాయకులు జి.ఈశ్వర్, ఎస్.సి.ఎస్.యూ జిల్లా నాయకులు పి. లింగయ్య, జిల్లా నాయకులు ఎం. జనార్దన్, ఏ. రమేష్, టి. శ్రీనివాస్, కె. సత్యనారాయణ, ఎస్. భూమేశ్వర్, ఎస్. అశోక్, ఎన్. తిరుపతి గౌడ్, వై. భూమేశ్వర్, టి. ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ ఎంపీడీఓ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్

**సిరికొండ, ఆగస్టు 14 (జనం సాక్షి):** సిరికొండ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణా భివృద్ధి శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎ డీఓ, ఎంపీఓ, సర్పంచులు, పంచాయతీ కార్య దర్శులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చేయూత (ఆసరా) పెన్షన్లు, కేంద్ర ఆర్థిక సంఘం గ్రాంట్లు, గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామాల్లో పెన్షన్ల అమలు, పంచాయతీలకు అందుబాటులో ఉన్న నిధుల వినియోగం, అభివృద్ధి పనుల ప్రణాళికలపై సమీక్ష



నిర్వహించారు.గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడంపై కూడా సమావేశంలో చర్చించారు.

# సింగరేణిని కాపాడాలంటే రాజకీయ జోక్యానికి స్వస్తి పలకాలి

**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి), ఆగస్టు 14:** సింగరేణి సంస్థను కాపాడుకోవాలంటే రాజకీయ జోక్యానికి స్వస్తి పలకాలని సీఐటీయూ బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం వకీల్‌పల్లి గనిలో కార్మికులను కలిసి వారి సమస్యలను ఆయన తెలుసుకున్నారు.అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ కార్మికుల చెమటతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థ అని, సంస్థ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. గత ఏడాది సంస్థకు వచ్చిన లాభాలు, సంస్థ అభివృద్ధి పేరుతో కేటాయించిన నిధులు, జరిగిన ఆర్థిక లావాదేవీల వివరాలను యాజమాన్యం పూర్తిగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.సింగరేణి అభివృద్ధి కోసం దాదాపు రూ.6 వేల కోట్లు వినియోగిస్తున్నామని చెబుతున్న నేపథ్యంలో, కేటాయించిన నిధుల పరిస్థితి ఏమిటో కార్మికులకు, ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఆ నిధులు ఎక్కడ ఉన్నాయి, ఎలా వినియోగించారు, ఎంత మిగిలి ఉంది అనే వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థను



కాపాడుకోవడంతో పాటు కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు భవిష్యత్తులో నిర్వహించే నిరసనలు, పోరాట కార్యక్రమాల్లో కార్మికులందరూ ఐక్యంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బానోతు వినయ్‌పిచ్చి, సెక్రటరీ తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్, వైస్ ప్రెసిడెంట్ మంద భూమయ్య, నర్ర సాంబరావు, శ్రవణ్, రాములు, జగదీష్, వినయ్‌రాజ్ తదితరులతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ఉపసర్పంచ్ ఉదారత

**సదాశివనగర్ఆగస్టు14 (జనంసాక్షి)**సదాశివనగర్ మండలం, తిమ్మాజీవాడిప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలనే ఉద్దేశంతో తిమ్మాజీవాడి గ్రామ ఉపసర్పంచ్ జె. రవీందర్‌రావు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఎంపీపీయూపీఎస్ తిమ్మాజీవాడి పాఠశాలలో ప్రార్థన కార్యక్రమాలు, క్రీడా పోటీలు, పాటలు, నృత్య




కార్యక్రమాల సమయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఆయన, ఉపాధ్యాయులు, విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సుమారు రూ.12 వేల విలువైన సౌండ్ సిస్టం స్పీకర్ బాక్స్‌ను పాఠశాలకు విరాళంగా అందజేశారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ సౌండ్ సిస్టంను పాఠశాలకు అందించడం విశేషం. దీంతో పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలు మరింత సౌకర్యవంతంగా నిర్వహించే అవకాశం ఏర్పడిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం ఉపసర్పంచ్ జె. రవీందర్‌రావును ప్రత్యేకంగా అభినందించారు. గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా సహకరిస్తున్న ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మెండోర గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహణ

**భీంగల్ రూరల్, ఆగస్టు 14(జనం సాక్షి)**భీంగల్ మండలం మెండోర గ్రామంలో గ్రామ సర్పంచ్ కుంట లక్ష్మీ రమేష్ ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ పర్యవేక్షణలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ప్లాస్టిక్ నివారణ,ఫామ్ ఫండ్,చేయూత పింఛన్లు వంటి తదితర అంశాలపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమ ముఖ్య



ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంట లక్ష్మీ రమేష్, పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె శేఖర్, వార్డు మెంబెర్స్, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎరువుల యాప్‌తో రైతులకు అష్టకష్టాలు

**సదాశివనగర్,ఆగస్టు14 (జనంసాక్షి)**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్ రైతులకు ఉపయోగం కంటే ఇబ్బందులనే ఎక్కువగా కలిగిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో ఎక్కువ సంఖ్యలో ఉన్న ఆప్షన్లు, సాంకేతిక సమస్యలు, క్లిష్టమైన విధానాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటి వరకు ఎరువులను నేరుగా విక్రయ కేంద్రాలకు వెళ్లి కొనుగోలు చేసిన రైతులు, ఇప్పుడు యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే చాలామంది రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగంపై సరైన అవగాహన లేకపోవడంతో ఎరువుల బుకింగ్ ప్రక్రియ మరింత క్లిష్టంగా మారిందని చెబుతున్నారు.యాప్‌లో రైతు వివరాల నమోదు, ఎరువు ఎంపిక, బుకింగ్ నిర్ధారణ వంటి అనేక దశలు ఉండటంతో వృద్ధ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు వ్యవసాయ పనులతో బిజీగా ఉండగా, మరోవైపు యాప్‌లోని విధానాలను అర్థం చేసుకోవడం భారంగా మారిందని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వం రైతులకు సౌకర్యం కల్పించాలనే యాప్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్యలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేకపోవడం వల్ల ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని రైతులు పేర్కొంటున్నారు.యాప్‌ను మరింత సరళతరం చేసి, తక్కువ ఆప్షన్లతో అందుబాటులోకి తీసుకురావాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే ప్రతి గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రైతులకు సాంకేతిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# హల్ద్వానీ ఘటనకు నిరసనగా కామారెడ్డిలో సత్యాగ్రహ దీక్ష



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14, (జనం సాక్షి)**హల్ద్వానీ ఘటనకు నిరసనగా, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సంఘీభావంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈరోజు కామారెడ్డి జిల్లా డీసీసీ కార్యాలయంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గారు, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గారు, కామారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ ఐరేని సందీప్ కుమార్ గారు, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు

## ఎర్రపహాడ్‌లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (జనం సాక్షి)**పేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మార్గదర్శకంలో తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ గ్రామంలో శుక్రవారం కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన 7 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కళ్యాణలక్ష్మి చెక్కులను అంద జేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆడపిల్లల వివాహం పేద కుటుంబాలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొంటికే మల్లవ్వ, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు ఆరాలి కిషన్ రావు, ప్రభాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, జెలేందర్ రెడ్డి, టి. మోహన్ రెడ్డి, మోహన్ గౌడ్, బీరయ్య, సిహెచ్. సాయిలు, సంజీవరెడ్డి, తిరుపతి రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గైని రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన సర్పంచ్



**ఇందల్వాయి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 14(జనంసాక్షి)** ఇందల్వాయి మండలం ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో ఇందిరమ్మ ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన గన్నారం సర్పంచ్ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూములు ఇస్తామని ఇప్పటివరకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం రెడ్డి వీడిసి చైర్మన్ మల్లేష్ రెడ్డి సీనియర్ నాయకులు గాండ్ల బైరయ్య నవీన్ తోట భూమయ్య కుంట శ్రీనివాస్ రెడ్డి కుమ్మరి సాయిలు, మంగళ్ స్వామి తదితరులు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గుంతల రోడ్డుపై ప్రయాణం

**ప్రమాదం కోసం ఎదురుచూపులా?**





**సిరికొండ, ఆగస్టు 14 (జనం సాక్షి):** ప్రభుత్వం మారింది.. స్థానిక ఎమ్మెల్యే మారారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడిచింది.. అయినా న్యావనంది చౌరస్తా నుంచి పెద్ద వాల్గోట్‌కు వెళ్లే రహదారి పరిస్థితి మాత్రం మారలేదు. గుంతలు, కంకర రాళ్లు, పగుళ్లతో అధ్వానంగా మారిన ఈ రహదారిపై ప్రయాణం ప్రజలకు నిత్య ఇబ్బందిగా మారింది. పాలకులు మారినా తమ రహదారి కష్టాలు మాత్రం తీరడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబుల్ రోడ్డు శాంక్షన్.. పనులు ఎక్కడ ఈ రహదారి ఆర్‌అండ్‌బీ పరిధిలోకి వెళ్లడంతో పాటు డబుల్ రోడ్డు శాంక్షన్ అయినట్లు ప్రజా ప్రతినిధులు చెబుతున్న ప్పటికీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మారి రెండున్నరేళ్లు గడుస్తున్నా కనీసం రహదారి మరమ్మతులు కూడా పూర్తికా కపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డబుల్ రోడ్డు శాంక్షన్ అయినప్పుడు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఆలస్యానికి అసలు కారణం ఏమిటి? కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదా? నిధులు, టెండర్లు, ఇతర సాంకేతిక సమస్యలేమైనా ఉన్నాయా? అనే విషయాలను ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని స్థానికులు కోరుతున్నారఇటీవల కురిసిన వర్షాలకు కూడా సుమారు 4 నుంచి 5 గంటల పాటు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఒర్రె ల్లో నీటి ప్రవాహం పెరిగితే వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో చిన్న వాల్గోట్ గ్రామం బయటి ప్రపంచంతో సంబంధాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఆస్పత్రులకు వెళ్లే వారు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. రైతులు ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ వాహనాలతో రాకపోకలు సాగించాల్సి ఉండటంతో గుంతల కారణంగా వాహనాలు దెబ్బతినే పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత అధికారులు స్పందించే పరిస్థితి రాకముందే రహదారిని బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.. గ్రామం నుంచి ఎక్కడికైనా వెళ్లాలంటే బస్సు కోసం రెండు కిలోమీటర్లు ఇటు.. రెండు కిలోమీటర్లు అటు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు, విద్యార్థులకు ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా మారిందని చెబుతున్నారు. అసలు ఆలస్యానికి కారణ మేంటి?"ప్రభుత్వం మారింది.. ఎమ్మెల్యే మారారు.. ప్రజా ప్రభుత్వం వచ్చి రెండున్నరేళ్లు గడిచింది. అయినా మా రోడ్డు పరిస్థితి మాత్రం మారలేదు. డబుల్ రోడ్డు శాంక్షన్ అయిందని చెబుతున్నా పనులు మాత్రం కనిపించడం లేదు. అసలు ఆలస్యానికి కారణం ఏమిటో అధికారులు ప్రజలకు చెప్పాలి. కాంట్రాక్టర్ సమస్య అయితే చర్యలు తీసుకోవాలి అని స్థానికులు కోరుతున్నారు. గుంతలు పూడ్చడం తాత్కాలిక పరిష్కారం మాత్రమే.. మంజూరైన డబుల్రోడ్డును పూర్తి చేయడమే శాశ్వత పరిష్కారం. అలాగే చిన్న వాల్గోట్ వద్ద ఉన్న రెండు లో లెవెల్ వంతెనల స్థానంలో శాశ్వత వంతెనలు నిర్మించి వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని చిన్న వాల్గోట్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన వారి చరిత్ర చదవండి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 జనం సాక్షి** :తిరంగా ర్యాలీతో అందరి గుండె నిండా దేశభక్తి ఉప్పొంగిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్ ఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకప్పుడు కేవలం స్వాతంత్ర దినోత్సవం రిపబ్లిక్ డే రోజున మాత్రమే జాతీయ జెండాలను ఆవిష్కరించే వారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. దీంతో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమం వల్ల దేశభక్తి పెంపొందడమే కాకుండా స్వాతంత్ర సమరయోధుల చరిత్ర తెలిసే అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా కులం మతం ప్రాంతం అనే భేదాలు లేకుండా భారతీయుల ఐక్యత కోసం రూపొందించిన కార్యక్రమం అన్నారు యువతలో జాతీయ భావాన్ని పెంపొందించడం దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని పెంచడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. తిరంగా ర్యాలీ అంటే చేతిలో జెండా పట్టుకొని నడవడం మాత్రమే కాదని ప్రతి ఒక్కరి హృదయంలో దేశభక్తిని మన ఆలోచనలలో జాతీయతను చేతల్లో దేశ నిర్మాణాన్ని నింపుకోవడం అన్నారు. ఇప్పటి యువత స్వాతంత్ర సమరయోధుల పాఠాలు చదవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తెలిపారు. చిన్న వయసులో ప్రాణాలర్పించిన భగత్ సింగ్, ఉద్దం సింగ్, చంద్ర శేఖర్ ఆజాద్, అబ్దుల్ కలాం తదితరుల చరిత్రను తెలుసుకోవాలన్నారు. దేశానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన ఊరుకునేది లేదన్నారు. మతాల మధ్య చిచ్చు పెడితే వదిలేది లేదన్నారు. మువ్వన్నెల జెండా ముద్దాడాలంటే అదృష్టం ఉండాలని, దేశం సురక్షితంగా ఉంటుందంటే కారణం వారి త్యాగ ఫలితమే అన్నారు. తిరంగా ర్యాలీ ఆద్యంతం హుషారుగా కొనసాగింది. ర్యాలీలో 150 మీటర్ల భారీ త్రివర్ణ పతాకం ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, స్వచ్ఛంద సంస్థల ప్రదినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ట్రైనీ ఐఏఎస్ అధికారి

ఇందల్వాయి ఆగస్టు 14 జనం సాక్షిఇందల్వాయి తహసిల్దార్ కార్యాలయాన్ని ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ సురేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు, భూభారతి పట్టా మార్పిడి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ఈ సందర్భంగా ఇందల్వాయి తహసిల్దార్ బాలయ్య ను భూ భారతి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు, ఒకే పనిపై కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరికాదన్నారు, పట్టా మార్పిడి భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ సురేష్ ఆదేశాలు జారీ చేశారు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, కులం, ఆదాయం, బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికెట్లలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఆన్లైన్ గడువు ప్రకారం ప్రతి ఒక్కరు తమకు కావలసిన సర్టిఫికెట్లను పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఆయన వెంట ఇందల్వాయి తహసిల్దార్ బాలయ్య, డిప్యూటీ తహసిల్దార్ శైలజ,జిపిఓ ప్రమోద్, తదితరులు ఉన్నారు

# నేడు అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగష్టు 14 జనం సాక్షి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఈ నెల 15న (శనివారం) మధ్యాహ్నం రెండు గంటలకు లబ్దిదారులకు ముఖ్య అతిథిగా విచ్చేయనున్న ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం జిల్లా అధికారులతో కలిసి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్దిదారులు, రేషన్ డీలర్లు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పేద కుటుంబాల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ వసతి ఉండాలని, వేదిక, సీటింగ్ అరేంజ్ మెంట్, సౌండ్ సిస్టం, ఎల్.ఈ.డీ స్క్రీన్లు తదితర ఏర్పాట్లను పక్కాగా సరిచూసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# కుమారస్వామి నగర్‌లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి), ఆగష్టు 14:** గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమారస్వామి నగర్‌లో శుక్రవారం పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (అయా) నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని సుమారు 53 మోటార్‌సైకిళ్లను తనిఖీ చేసి సీజ్ చేసినట్లు టూ టౌన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు తెలిపారు. మోటార్‌సైకిళ్లు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు ఎంతో ముఖ్యమని ఆయన ప్రజలకు వివరించారు. యువత గంజాయి సేవించడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి సేవించడం, విక్రయించడం లేదా రవాణా చేస్తున్నట్లు తెలిసిన వెంటనే 112 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ-2 లింగ మూర్తి, కమాన్‌పూర్ ఎస్సై ప్రసాద్, కానిస్టేబుళ్లు రవికుమార్, రమేష్, సతీష్, దేవేందర్, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి : కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు 14 (జనంసాక్షి)** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అట్రాసిటీస్ కేసుల నమోదు, దర్యాప్తు, కేసుల పురోగతి, బాధితులకు అందుతున్న పరిహారం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు వారి హక్కులపై అవగాహన కల్పించాలని సూచించారు. వారి సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు, అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.



అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఇతర సహాయాలను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కేసుల దర్యాప్తు, పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్, బాన్సువాడ డీఎస్పీ, ఎల్లారెడ్డి డీఎస్పీ, డీఎస్పీ డీసీఆర్బీ కామారెడ్డి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి పి. వెంకటేష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అధికార, అనధికార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

## ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ఎక్కడబడితే అక్కడ వృధా నిర్మాణ సామాగ్రి పేరుకుపోయి ఉండడంతో తక్షణమే తొలగింపజేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం రహదారి అంతా గుంతలమయంగా మారినందున, తక్షణమే మరమ్మతులు చేయించాలని అన్నారు. కుక్కలు, పశువులు ఆసుపత్రి ఆవరణలోకి రాకుండా కట్టడి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అనునిత్యం పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఇతర అధికారులు ఉన్నారు.

# పంద్రాగస్టు వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 జనంసాక్షి :** జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, శనివారం ఉదయం 9.30 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్ లో పంద్రాగస్టు వేడుకకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, బారికేడింగ్, సీటింగ్ అరేంజ్ మెంట్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లు తదితర వాటిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, యువత విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన ఆకట్టుకునే రీతిలో ఉండాలని అన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు కలెక్టరేట్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలో పాల్గొని, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకకు సైతం హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

# బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆకస్మిక తనిఖీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14( జనంసాక్షి)** జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, సిబ్బంది విధుల నిర్వహణ, హాజరు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సమయానికి విధులకు హాజరుకాని సిబ్బంది వివరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే, హాజరు పట్టికను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంశాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది సమయపాలన, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఇకపై మరింత కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పేర్కొన్నారు.

# ఉప్పొంగిన దేశభక్తి.. వందేమాతరం.. భారత్ మాతాకీ జై..!!

## కరీంనగర్‌లో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీ..

## తెలంగాణ చౌక్ నుండి రామ్‌నగర్ వరకు సాగిన ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న యువత, విద్యార్థులు

**కరీంనగర్ ఆగస్టు 14 (జనంసాక్షి) :**
భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కరీంనగర్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రోజున భారీ తిరంగా ర్యాలీని అత్యంత వైభవంగా నిర్వహించారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ రామ్‌నగర్ వరకు కోలాహలంగా సాగింది. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు, యువకులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ చేతుల్లో త్రివర్ణ పతాకాలను పట్టుకుని, దేశభక్తిని చాటేలా 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' అంటూ చేసిన నినాదాలతో కరీంనగర్ వీధులు మార్మోగాయి. యువతలో జాతీయ భావాలను, దేశం పై మమకారాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమం అద్భుతంగా కొనసాగింది. ఈ ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ... 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ప్రాముఖ్యత ను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. 'హర్ ఘర్ తిరంగా' అనేది దేశవ్యాప్తంగా పౌరుల్లో జాతీయ భావాలను ఇనుమడింపజేయడానికి చేపట్టిన ఒక గొప్ప ఉద్యమం లాంటిదని తెలిపారు. ప్రతి ఒక్కరూ జాతీయ స్ఫూర్తి కలిగి ఉండాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకోవాలన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడు జాతీయ జెండా నీడన ఒక్కటవ్వడం, దేశ గౌరవాన్ని పెంచుతూ, జాతీయ జెండా ప్రాముఖ్యతను, గౌరవాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూ ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ... తిరంగా ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనీ , ప్రోగ్రాం ను విజయవంతం చేసిన కళాశాల విద్యార్థులకు , యువకులకు , పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ప్రత్యేక ఈ ర్యాలీ ద్వారా కరీంనగర్ ప్రజలకు, ముఖ్యంగా యువతకు జాతీయ జెండా గొప్పతనాన్ని వివరించడమే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని ఆయన ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ ప్రోగ్రాం లో మాజీ శాసనసభ్యులు బుడిగే శోభ, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్ , బంగారు రాజేంద్రప్రసాద్, ఇ నుగొండ నాగేశ్వర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, గుజ్జ శ్రీనివాసరావు, వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలాదేవి, యువ మోర్చా అధ్యక్షులు సంఘ నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతె గంగారెడ్డి , ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, మైనారిటీ మోర్చా అధ్యక్షులు పర్వేజ్, ముజీబ్ , ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ , ఎస్టి మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ , మీడియా కన్వీనర్ కటకంలోకేష్ లతోపాటు కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు , వివిధ మండలాల, జోన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ కళాశాలలో చెందిన విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రమదానం

**మల్యాల ఆగస్టు 14 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా నుండి మల్యాల ఎక్స్ రోడ్ వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు వర్షాల కారణంగా ఏర్పడ్డ గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు శ్రమదానం చేసి గుంతలను పూడ్చారు.కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి,ఉప సర్పంచ్ ముత్యం రెడ్డి, గుడిపేట సర్పంచ్ అంజిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ రామలింగ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మేక లక్ష్మణ్, సంత నిరంజన్ రెడ్డి,దూస వెంకన్న,పూడూరు స్వామి,తాళ్ల హరినాథ్,కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారుతి,నల్లాల రాజేశం,నాగభూషణం పాల్గొన్నారు.

## కాలువ నిర్మాణ పనులు చేపట్టాలి



**ముస్తాబాద్ ఆగస్టు 14( జనంసాక్షి)**
అర్ధంతరంగా ఆపేసిన కాలువ నిర్మాణం పనులు సంపూర్తి చేసి, ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి తోపాటు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని అచ్చుమైన పల్లె, గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామాలకు కెనాల్ నీరు అందేలా ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాలను సందర్శించారు, పేరుకే కెనాల్ కాల్వ ద్వారా ప్రజలకు నీరు అందిస్తామని గత ప్రభుత్వ పాలకులు చెప్పి మధ్యలో వదిలేయడం జరిగింది, భూములు కోల్పోయిన వారికి కూడా నష్టపరిహారం అందించలేదు ఈ పనులు పూర్తి చేసి 5000 ఎకరాలకు నీరు అందించాలని ఇక్కడి ప్రాంత ప్రజలు రైతులు కోరుతున్నారు వారి పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనమూన ఎలక్షన్

**బోధన్, ఆగస్టు 14 ( జనంసాక్షి ) :**



సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాదిరి ఎలక్షన్ ను నిర్వహించారు. ఈ ఎన్నికలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కల్చరల్ సెక్రెటరీ మరియు స్పోర్ట్స్ సెక్రటరీ ని ప్రత్యక్ష ఓటింగ్ విధానం ద్వారా ఎన్నుకోవడం జరిగింది. హోరా హోరీగా సాగిన పోటీలో ప్రత్యర్థులు చాలా స్వల్ప తేడాతో ఓడిపోతారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాలూర హెడ్ బాయ్ గా గోనే ఓంకార్, హెడ్ గర్ల్ గా సల్లేవార్ లిఖిత, సాంస్కృతిక కార్యదర్శి. ముత్యాలా అక్షయా, క్రిడల కార్యదర్శి వంకాయల అవినాష్ గెలుపొందారు. రిటర్నింగ్ ఆఫీసర్గా శ్రీమతి రాజీ మంజూషా ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా ఉపాద్యాయులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శోభారాణి, సంగీత్ రావు, సుధారాణి, సంతోష్ యాదవ్, విజయలక్ష్మి, జ్యోత్స్న, లక్ష్మి, గంధం సాయిలు, రాజ్ కుమార్, అబ్బయ్య, విఠల్ కాంబ్లే, అంజన, సునిత హన్మాండ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్‌జీ-1లో బీఎంఎస్ కరపత్రాల పంపిణీ..

### - బీఎంఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-1లోని అన్ని గనులు, డిపార్టుమెంటు కార్మికులకు బీఎంఎస్ శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేసిందని ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించామన్నారు.సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం 51శాతం, రాష్ట్ర ప్రభుత్వం వాటా 49 శాతం ఉండాలన్నారు.12వ వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని మహేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ కార్యదర్శి ఆకుల హరిణ్, కార్యదర్శి మేడ రామ్మూర్తి, డివిజన్ కమిటీ సభ్యులు సంగోని సాంబయ్య,పెంచాల వెంకట స్వామి,ఎల్లావుల కోటయ్య,గంగిశెట్టి నర్సింహులు, బొజ్జపల్లి నాగరాజు, ఆకుల కోటేష్, వెంకటరెడ్డి, పిట్ సెక్రటేరీలు చెన్న సతీష్, విజయ్‌రెడ్డి, తాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్,వేల్పుల లక్ష్మణ్, తుమ్మ గట్టయ్య, పుప్పల నాగేంద్రప్రసాద్, పల్లె రవీందర్,నాయకులు వెంకటేష్,విజయ్, శ్రీకాంత్, సత్యనారాయణ, వెంకటస్వామి, మనోహర్రావు, సురేష్, తదితరుల పాల్గొన్నారు.





## రెండు గ్రామాల్లో డెంగ్యూ కలకలం

### సుందరగిరిలో బాలుడికి, రామంచలో యువకుడికి పాజిటివ్..

### ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలన్న డీఎంహెచ్ఓ రాజగోపాల్

**చిగురుమామిడి ఆగస్టు 14(జనంసాక్షి):**
మండల పరిధిలోని రెండు వేర్వేరు గ్రామాల్లో డెంగ్యూ కేసులు నమోదు కావడం స్థానికంగా కలకలం రేపింది.జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రాజగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం సుందరగిరి గ్రామానికి చెందిన గందే రాజు కుమారుడు ఐదేళ్ల బాలుడు సాయి ప్రణయ్ తోపాటు,రామంచ గ్రామానికి చెందిన పైసా రజినీకాంత్ అనే యువకుడు గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు.వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు తెలిపారు.రెండు గ్రామాల్లో డెంగ్యూ కేసులు నమోదైన నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) రాజగోపాల్ వెంటనే స్పందించి ఆయా గ్రామాలకు చేరుకొని డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.డెంగ్యూ వచ్చిన ప్రాంతంలోని అన్ని ఇండ్లలో సందర్శించి ప్రజా ప్రతినిధులకు,వైద్య బృందానికి,ప్రజలకు సూచనలు సలహాలు ఇచ్చారు. దోమల వ్యాప్తిని అరికట్టడమే డెంగ్యూకు ప్రధాన విరుగుడన్నారు.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,పాత టైర్లు,పగిలిన కుండలు,కొబ్బరి బోండాలలో నీరు చేరకుండా జాగ్రత్తపడాలన్నారు.దోమలు కుట్టకుండా దోమతెరలు,దోమల నివారణ మందులు వాడాలన్నారు. జ్వరం,ఒంటినొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని డీఎంహెచ్ఓ రాజ గోపాల్ సూచించారు.గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిని సందర్శించి జాగ్రత్తలు,సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి,మండల వైద్యాధికారిని ప్రెసిల్లా,గ్రామ వైద్యాధికారి నిహారిక,ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,వార్డ్ సభ్యులు,వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## రూ. 50వేల విలువ చేసే క్రీడా దుస్తులను అందించిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుమ

**బోధన్, ఆగస్టు 14 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు సుమ తన స్వంత నిధులు 50వేల రూపాయలతో పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను శుక్రవారం గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు క్రీడా దుస్తులను కొనుగోలు చేసి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ప్రధానోపాధ్యాయురాలు మంగళ, ఉపసర్పంచ్ మహమ్మద్ షబ్బీర్, వార్డు సభ్యులు గణేష్ చారి, పోతా రెడ్డి, మంద సోని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# హల్ద్వాని లో ఖర్గేకు జరిగిన అవమానాన్ని ఖండిస్తున్నాం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 14 (జనం సాక్షి) ఉత్తరాఖండ్ రామ్ లీలా మైదానంలో జరిగిన బిజెపి, ఆర్ఎస్ఎస్ మద్దతుదారుల మహాసభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను అవమానపరిచి అంటరానితనాన్ని, సౌభ్రాతృత్వాన్ని బిజెపి నాయకులు కించపరచడాన్ని ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. హల్ద్వానీ ఘటనకు వ్యతిరేకంగా,కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సంఘీభావంగా సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ చౌక్ నుంచి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ తీశారు.అనంతరం గాంధీ చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి,




ఆర్.ఎస్.ఎస్ మూకలు ఇప్పటికి కూడా అంటరానితనాన్ని సహించడం లేదన్నారు. మహాసభలో పాల్గొన్న ఖర్గే వెళ్లిపోయాక గంగాజల శుద్ధి చేయడం అంటరానితనాన్ని వేలెత్తి చూపినట్లు ఉందన్నారు. దీనిని ఖండిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్య



ఇల్లంతకుంట జూలై 14 (జనంసాక్షి) గురువారం రోజున రాత్రి షుమారు 10 గంటలకు ఆరేపల్లి గ్రామానికి చెందిన మరిజ సంకీర్తన వయస్సు 27 సంవత్సరాలు అను వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఫిర్యాది మరిజ యాదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం తన కూతురు బెజ్జంకి గ్రామానికి చెందిన సోమని రమేష్ అను వ్యక్తిని ఐదు సంవత్సరాల కిందట ప్రేమ వివాహం చేసుకున్నది. రమేష్ కరీంనగర్ లో ఆటో నడుపుతూ ఉండేవాడు, మృతురాలిని భర్త రమేష్ అత్త లచ్చవ్వ మామ నరసయ్య, మరదలు శివ, ప్రవీణ్ లు తన కూతురు సంకీర్తనను వరకట్నం తీసుకురమ్మని శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ నమోదు చేయడం జరిగింది, శవపంచనామా ఇల్లంతకుంట తహసీల్దార్ సురేష్ నిర్వహించారు, ఈ కేసు సిరిసిల్ల డిఎస్పి కె నాగేంద్ర చారి తదుపరి విచారణ చేయుచున్నారు,



## శాయంపేట గ్రామంలో కరీంనగర్ పాలసేకరణ డైరీ భవనం ప్రారంభం

జమ్మికుంట,ఆగస్టు 14 (జనంసాక్షి): జమ్మికుంట మండలం శాయంపేట గ్రామంలో నిర్వహించే కరీంనగర్ పాల సేకరణ డైరీ భావనాన్ని కరీంనగర్ డైరీ చైర్మన్ చెల్మెడ రాజేశ్వరరావు,డైరీ బోర్డు డైరెక్టర్లు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట కరీంనగర్ డెయిరీ పాలసేకరణ సంస్థ అధ్యక్షుడు మడికొండ నర్సింగ రావు,గ్రామ పాలక వర్గులు,గ్రామ సర్పంచ్ మడికొండ సురేందర్ రావు, ఉపసర్పంచ్ ఉదయశ్రీ, అలాగే కరీంనగర్ డెయిరీ బోర్డ్ డైరెక్టర్లు అంతం రమాదేవి,పెద్దిరెడ్డి తిరుపతి రెడ్డి జమ్మికుంట ఎం సి సి మేనేజర్ ముస్కు అంజారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ పొనగంటి రాజేందర్, సూపర్వైజర్ పి మహేందర్, కె రవీందర్, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## గురుకుల అకాడమీ గైడెన్స్ అధికారిని సన్మానించిన పెగడాపల్లి సర్పంచ్, నాయకులు

ఎడపల్లి, ఆగస్టు 14 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రంలోని గురుకుల ప్రిన్సిపల్ గంగా శంకర్ గురుకుల అకాడమీ గైడెన్స్ అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా శుక్రవారం బోధన్ మండలం పెగడపల్లి సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, గ్రామ నాయకులు మంద నాగరాజు, లింగంలు ఘనంగా సన్మానించారు. ఎడపల్లి గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసి ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను అకాడమీ గైడెన్స్ అధికారిగా పదోన్నతి ఇవ్వడం ఎంతో హర్షదాయకమని వారు స్పష్టం చేశారు. మునుముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.





## శ్రీలక్ష్మి సెలక్షన్ ప్రారంభించిన సర్పంచ్ న్యావానంది శేఖర్

కథలాపూర్ ఆగస్టు 14 (జనంసాక్షి) కథలాపూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ సెలక్షన్ ను సర్పంచ్ న్యావనంది శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ ధరలో బట్టలు అందుబాటులోఉన్నవని, అన్నారు, యువత తన అమూల్యమైన సమయాన్ని వృధా చేయకుండా కొత్త బిజినెస్ లు పెట్టుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లలని కోరాడు. గ్రామంలోని యువత తమ కాళ్లపై నిలబడేలా కుటుంబ భారం కాకుండా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగారావు, ప్రొపరేటర్ రాజకుమార్, శ్రీకాంత్ కంటి శీను, మిలన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజారాం తండా సమస్యలపై ప్రభుత్వ విప్ ని కలిసిన సర్పంచ్ భూక్యా నాయక్

కథలాపూర్ ఆగస్టు 14 (జనంసాక్షి) కథలాపూర్ మండలంలోని రాజారాం తండాకు చెందిన సర్పంచ్ భూక్యా తిరుపతి నాయక్ శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీను ని కలిసి ప్రస్తుతం పట్టా భూములకు యూరియా పంపిణీ చేస్తున్న క్రమంలో పోడు భూములకు పట్టాలు లేనందున ఆధార్ కార్డు పై యూరియా పంపిణీ చేయాలని మరియు చింతకుంట గ్రామం నుంచి రాజారం తండా ప్రస్తుత బీటీ రోడ్డు కంకర తేలి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న నేపథ్యంలో బీటీ రోడ్డు మరమ్మత్తు నిమిత్తం నిధులు మంజూరు చేయాలని కోరుతూ విన్నవించడం జరిగింది అని సర్పంచ్ భూక్య తిరుపతి నాయకు తెలియజేశారు.



## స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్గర్ తిరంగా ర్యాలీ



సిరిసిల్ల టౌన్ ఆగస్టు 14 (జనంసాక్షి) 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో దేశభక్తిని పెంపొందించుకోవడం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హర్గర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి తెలిపారు.స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పట్టణంలోని పాఠశాల ఎన్,సి,సి విద్యార్థులతో హర్గర్ తిరంగా ర్యాలీని ఆనందంగా జరుపుకున్నామని, భారతదేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజల సంస్కృతి, భాషలు వేరైనా 140 మంది కోట్ల ప్రజల్ని భిన్నత్వంలో ఏకత్వం లాగా ఈ తిరంగా కాపాడుతుందని, విశ్వాస్థంగా భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలాగా ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని, జన్లోలో దేశభక్తిని నింపడం కోసం ఈ తిరంగా ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో దేశంలో యువత దేశభక్తి భావాన్ని పెంపొందించుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ ర్యాలీలోబిజెపి జిల్లా ఇన్చార్జి మోహన్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయంలో భక్తుల పూజలు

మంథని, ఆగస్టు 14, (జనంసాక్షి) : శ్రావణ మాసంలో వచ్చే తొలి శుక్రవారాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం వివిధ రకాల పుష్పాలతో నయన మనోహరంగా అమ్మవారిని అలంకరించారు. ఆలయ ఆవరణలో మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. మహాలక్ష్మీ ఆలయంతో పాటు పట్టణం లోని పలు శైవ, వైష్ణవ ఆలయాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళా వ్యాపారవేత్తలు ఇంక్యుబేటర్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**○వ్యాపారాల అభివృద్ధికి సాంకేతిక, మార్కెటింగ్, ఆర్థిక సహకారం**

**○జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి దామోదర్ రెడ్డి**



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (జనంసాక్షి):**

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను మరింత విస్తరించుకుని స్థిరమైన, లాభదాయకమైన సంస్థలుగా తీర్చిదిద్దేందుకు ఇంక్యుబేటర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సూచించారు. మహిళల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వ్యాపారాలకు సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, మార్గదర్శకత్వం, మార్కెటింగ్, బ్రాండింగ్, మార్కెట్ అనుసంధానం, ఆర్థిక అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి దామోదర్ రెడ్డి తెలిపారు.దీన్‌దయాళ్ అంత్యోదయ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్?సెర్ప్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇంక్యుబేటర్ కార్యక్రమంలో మహిళా వ్యాపారవేత్తలకు వ్యాపార విస్తరణ, ఉత్పత్తుల నాణ్యత పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ఇప్పటికే వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలు ఆధునిక వ్యాపార పద్ధతులను అవలంబించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. సవాల్ నిధిని వినియోగించుకోవాలి ఇంక్యుబేటర్ కార్యక్రమంలో భాగంగా అందుబాటులో ఉన్న సవాల్ నిధి అవకాశాలను అర్హత కలిగిన మహిళా వ్యాపారవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. దరఖాస్తు ప్రక్రియ నుంచి తదుపరి దశల వరకు క్షేత్రస్థాయి సిబ్బంది అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.బ్యాంకులతో సమన్వయంతో ఆర్థిక సహాయంవ్యాపారాల విస్తరణకు అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చేందుకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమన్వయం చేయాలని అధికారులకు సూచించారు. మహిళలకు అందుబాటులో ఉన్న ఆర్థిక పథకాలు, రుణ సదుపాయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మండల స్థాయి సిబ్బంది కీలక పాత్రజిల్లాలోని అన్ని మండలాల్లో అర్హత కలిగిన మహిళా వ్యాపారవేత్తలను గుర్తించి, ఇంక్యుబేటర్ కార్యక్రమం ద్వారా లభించే అవకాశాలను వారికి వివరించాలని సూచించారు. సహాయ ప్రాజెక్టు నిర్వాహకులు, సమాజ సమన్వయకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా వ్యాపారాలను గుర్తించి, వాటి అభివృద్ధి అవకాశాలను పరిశీలించి తగిన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. విజయవంతంగా కొనసాగుతున్న మహిళా వ్యాపారాలను ఇతరులకు ఆదర్శంగా పరిచయం చేయడం ద్వారా మరింత మంది మహిళలను వ్యాపార రంగంలోకి ప్రోత్సహించవచ్చన్నారు.కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సాయిలు, బిట్స్ పిలానీ సంస్థ నిర్వాహకుడు వినోద్ కుమార్, జిల్లా ఇన్‌చార్జి శివకుమార్, సహాయ ప్రాజెక్టు నిర్వాహకుడు రాజేందర్‌తో పాటు అన్ని మండలాల సహాయ ప్రాజెక్టు నిర్వాహకులు, సమాజ సమన్వయకర్తలు, మహిళా వ్యాపారవేత్తలు, సెర్ప్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమ ప్రతినిధులు ఇంక్యుబేటర్ ద్వారా అందించే మార్గదర్శకత్వం, వ్యాపార అభివృద్ధి అవకాశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళా వ్యాపారవేత్తలకు సరైన సమయంలో సాంకేతిక, ఆర్థిక, మార్కెటింగ్ సహకారం అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని విజయవంతమైన వ్యాపారాలు ఏర్పడతాయని అధికారులు పేర్కొన్నారు. మహిళలు తమ వ్యాపారాలను విస్తరించడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.





# ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

**ఆగస్టు 17 నుంచి ప్రారంభం**

**ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు**

**కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (జనంసాక్షి):**



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలను ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, ఆయా మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించే అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మండల స్థాయి ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించే ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను నమోదు చేయాలని సూచించారు.దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా మండల స్థాయిలోనే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.మండల స్థాయి ప్రజావాణి ముఖ్యాంశాలు ఆగస్టు 17 నుంచి మండల స్థాయి ప్రజావాణి ప్రారంభంప్రతి సోమవారం మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహణమండల కేంద్రాల్లోనే దరఖాస్తులు సమర్పించే అవకాశంప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం కోసం చర్యలుదరఖాస్తులపై బాధ్యతాయుతంగా పరిశీలనపారదర్శక సేవలు, సమయపాలనకు ప్రాధాన్యతపెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తిప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను సంబంధిత మండల స్థాయిలో ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుల రూపంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు

**సిరికొండ, ఆగస్టు 14 (జనం సాక్షి):**

సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పౌరసత్వ భావన పెంపొందించే ఉద్దేశంతో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులతో పట్టాభిషేక కార్యక్రమం (ఇన్వెస్టిచర్ సెర్మనీ) ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు నిజమైన ఎన్నికల తరహాలో ఓటింగ్ నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాశాల స్థాయిలో ఆరుగురు, పాఠశాల స్థాయిలో ఆరుగురు విద్యార్థులు ఎన్నికల బరిలో నిలిచారు. విద్యార్థులు ఆధార్ కార్డులను గుర్తింపు పత్రాలుగా తీసుకువచ్చి, తమకు నచ్చిన అభ్యర్థులకు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎన్నికల ఫలితాల్లో కళాశాల స్థాయిలో హెడ్ బాయ్‌గా విశ్వతేజ, హెడ్ గర్ల్‌గా రాఘవి, పాఠశాల స్థాయిలో హెడ్ బాయ్‌గా సందీప్, హెడ్ గర్ల్‌గా లహరి విజయం సాధించారు. అనంతరం నూతన విద్యార్థి నాయకులకు బాధ్యతలు అప్పగిస్తూ పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవడం భవిష్యత్‌లో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులు తమ పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

జీహెచ్‌ఎం సంధ్యారాణి మాట్లాడుతూ, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను వెలికితీయడానికి స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పరస్పర సహకారం, క్రమశిక్షణ, సేవాభావంతో పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు.

ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవడం ముఖ్యమన్నారు. ఎన్నికలు కేవలం గెలుపు, ఓటములకు సంబంధించినవి కాదని, నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావం నేర్చుకునే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన ఓటు హక్కును విలువైనదిగా భావించి, సరైన నాయకుడిని ఎన్నుకునే ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. “నేడు పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ చిన్న ఎన్నికలే రేపు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీరు చేపట్టబోయే పెద్ద బాధ్యతలకు పునాది. నాయకత్వం అంటే అధికారం కాదు.. ప్రజల కోసం పనిచేసే బాధ్యత” అని విద్యార్థులకు సందేశమిచ్చారు.

వీడీసీ అధ్యక్షులు దేగం సాయన్న మాట్లాడుతూ, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, బాధ్యతాయుత నాయకత్వం గురించి విద్యార్థులు తెలుసుకోవడం అభినందనీయమన్నారు.

సర్పంచ్ మల్లెల సాయి చరణ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి నాయకత్వ బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. పాఠశాల జీవితంలో ఎదురయ్యే ప్రతి అవకాశం భవిష్యత్తుకు ఒక పాఠంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, సర్పంచ్ మల్లెల సాయి చరణ్, జీహెచ్‌ఎం సంధ్యారాణి, ఎస్సై రామకృష్ణ, వీడీసీ అధ్యక్షులు దేగం సాయన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికల ద్వారా విద్యార్థుల్లో ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ బాధ్యత, క్రమశిక్షణ, సేవా దృక్పథం వంటి విలువలు పెంపొందేలా కార్యక్రమం విజయవంతంగా సాగింది. “నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులు, నాయకులు” అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.



## సారే రావాలి !!!కారే గెలవాలి!!!!

**- కొమురం భీమ్ జిల్లా పాదయాత్రకు స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ నేతలు**

**సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :**
సారే రావాలని, మల్లి కారే గెలవాలని కొమురం భీం జిల్లా నుండి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. జాడే తిరుపతి దుర్గం శంకర్ తెలంగాణలో మళ్లీ కెసిఆర్ రే అధికారంలోకి రావాలని అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సారే రావాలంటూ, కొమురం భీం జిల్లా నుండి కేసీఆర్ ని కలవడం కొరకు పాదయాత్రతో బయలుదేరి వస్తున్న కెసిఆర్ అభిమానులను కాట్నపల్లి గ్రామం వద్ద భిఆర్ఎస్ శ్రేణులు మాజీ సర్పంచ్ మోరపల్లి మోహన్ రెడ్డి,ఐతురాజుపల్లి సర్పంచ్ దీకొండ భూమేష్,గంద్ర అశోక్ రావు ,కనుకుంట్ల రామారావు ,కావటి శ్రీరాములు యాదవ్ ,పార్టీ కన్వీనర్ బోయిని రాజమల్లయ్య ,కాట్నపల్లి వార్డ్ నెంబర్ ఉమ్మేంతల సంపత్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు దాసరి అనిల్ యాదవ్ ,పొన్నాల అంజి,గ్రామ టిఆర్ఎస్ నాయకులు వారిని గ్రామం వద్ద ఆపి వారికి అల్పాహారంగా అరటి పళ్ళు మంచినీరు అందజేసి వారిని సన్మానించి మీ పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని కోరుతూ పార్టీ శ్రేణులు వారిని క్షేమంగా వెళ్లి కేసీఆర్ ని కలిసి మళ్లీ అధికారంలోకి వచ్చే దిశగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

### తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**- 13 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స**

**- ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికుల విజ్ఞప్తి**

**సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :**



తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో గీత కార్మికుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన గీత కార్మికుడు అంతటి శ్రీనివాస్ ఈ నెల 1న తాటిచెట్టు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి పోయాడు. ఈ ఘటనలో ఆయన కు తీవ్ర గాయాలు కాగా, నడుము కు తీవ్ర గాయమై వైద్యుల పర్యవేక్ష ణలో చికిత్స పొందుతున్నారు.ప్ర మాదం జరిగిన నాటి నుంచి గత 13 రోజులుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీనివాస్ చికిత్స పొం దుతున్నాడు.గీత వృత్తినే నమ్ము కుని జీవిస్తున్న శ్రీనివాస్ ప్రమాదా నికి గురికావడంతో కుటుంబ స భ్యులు ఆందోళనకు గురయ్యారు.ఈ విషయం తెలుసుకున్న సుల్తా నాబాద్ గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో పలువురు గీత కార్మికులు ఆసుప త్రికి వెళ్లి బాధితుడు అంతటి శ్రీని వాస్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.గీత కార్మికుల సంక్షేమా నికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీ సుకోవాలని,ప్రమాదానికి గురైన శ్రీనివాస్‌కు తక్షణ ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఆదుకో వాలని గౌడ సంఘం నాయకులు,గీత కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు.ప్రమాదాల్లో గీత కార్మికులు తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో వారికి భద్రతతో పాటు మెరుగైన సంక్షేమ సదుపాయాలు కల్పించా లని కోరారు.




## సుల్తానాబాద్‌లో ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలు పత్రికా వ్యాసాల ప్రదర్శన

సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :
దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో, సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 'ఎర్త్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలు, నాటి చారిత్రక సంఘటనలకు సంబంధించిన పత్రికా వ్యాసాల ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు.ఈ ప్రదర్శనను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్చంద్రారెడ్డి సందర్శించి "ఎర్త్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ ఫోటో ఎగ్జిబిషన్ చాలా అభినందనీయమన్నారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమ కాలం నాటి పత్రికా కథనాలను చూస్తుంటే,ఆనాటి పోరాట ఘట్టాలు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి.ఇలాంటి చారిత్రక ప్రదర్శనలు విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయనీ కొనియాడారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దాదాపు 600మంది వివిధ పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు స్థానిక ప్రజలు విచ్చేసి తిలకించారు. ప్రదర్శనను సందర్శించిన విద్యార్థులకు స్వాతంత్ర్య సమర స్ఫూర్తిగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ కలవేణి శ్రీనివాస్, ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఇంచార్జి బుచ్చిబాబు, ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాజు,శ్రీనివాస్,శ్రీధర్,పలు పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచరామిలో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల కు శంకుస్థాపన చేసిన సర్పంచ్ ఉప్పు లక్ష్మి



సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :
మండలంలోని మంచరామి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి చేసిన అభ్యర్థన మేరకు రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర తన ఫండ్స్ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు.ఈ నిధులతో శుక్రవారం నుంచి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు.ఈ విషయాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావుకు గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి సమాచారం అందజేశారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు కావడం,సీసీ రోడ్ల పనులు ప్రారంభం కావడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ లక్ష్మిని అభినందించారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



రామడుగు(జనంసాక్షి): మేండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామడుగులో చదువుతున్న సుమారు 80 మంది విద్యార్థిని, విద్యార్థులకు కరీంనగర్‌కు చెందిన విద్యావేత్త పసుల మహేష్ క్రీడా దుస్తులను ఉచితంగా అందజేశారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, పాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా దుస్తులను స్వచ్ఛందంగా అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా మండల విద్యాధికారి రంగనాథ్ శర్మ అన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.విద్యార్థుల అవసరాన్ని గుర్తించి సుమారు 80 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించిన పసుల మహేష్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందిం చారు. ఆయన సేవా దృక్పథం ఇతరులకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రంగనాథ్ శర్మ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామడుగు ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి, రామడుగు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాల పంపిణీకి ప్రత్యేక నిర్ధారణ శిబిరం: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- ఆగస్టు 17న గోదావరిఖనిలోని ఆర్‌జీ-1 సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో శిబిరం**

**- రామగుండం, పాలకుర్తి, అంతర్గాం ప్రాంతాల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి**



**పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) :**
రామగుండం నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు అందించేందుకు అలీంకో సంస్థ సహకారంతో ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 17, 2026న ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు గోదావరిఖనిలోని ఆర్‌జీ-1 సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రామగుండం, పాలకుర్తి, అంతర్గాం ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు మాత్రమే ఈ శిబిరానికి హాజరుకావాలని సూచించారు.శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్‌చైర్, చంక కర్రలు, చేతి కర్రలు తదితర సహాయ ఉపకరణాలను అందించనున్నట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు కనీసం 80 శాతం శారీరక వైకల్యం కలిగి, కాళ్లకు తీవ్రమైన వైకల్యం ఉండి, చేతులు సాధారణంగా పనిచేసే దివ్యాంగులు అర్హులని పేర్కొన్నారు.బధిరులకు హియరింగ్ ఎయిడ్స్, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు తదితర సహాయ ఉపకరణాలను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇతర సహాయ ఉపకరణాలు పొందేందుకు కనీసం 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు.శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు సదరం వైద్య ధ్రువీకరణ పత్రం లేదా జిల్లా మెడికల్ బోర్డు/అప్పీలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధ్రువీకరణ పత్రం, యూడీఐడీ కార్డు లేదా యూడీఐడీ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న రసీదు, ఆధార్ కార్డు, ఇటీవల పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలకు మించకూడదని, దరఖాస్తుదారుల వయస్సు 16 సంవత్సరాల కంటే తక్కువ ఉండకూడదని తెలిపారు. వైకల్యం స్పష్టంగా కనిపించే ఫోటోలను కూడా తీసుకురావాలని సూచించారు.యూడీఐడీ కార్డు లేని దివ్యాంగులు (ఎచ్ టి టి పి:/డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ స్వలంనన్ కార్డ్ గౌ ఇన్ యు టి ఎం సోర్స్బుట్ జి పి టి కం//ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, దరఖాస్తు రసీదును శిబిరానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.గత మూడు సంవత్సరాల్లో శాఖ ద్వారా ఇదే రకమైన సహాయ ఉపకరణాలు పొందిన వారికి ఈ శిబిరంలో ప్రాధాన్యత ఇవ్వబడదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. మరిన్ని వివరాలకు లిలి9440852495, 9550796597లిలి నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాల లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**- నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం తో వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి**

**- ముఖ్య అతిథిగా గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్. అండ్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్-రజనీ దేవి**

**పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) :**




పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు రంగంపల్లిలోని గోల్డెన్ తులిప్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని అదే దిశగా నిరంతరం కృషి చేయాలని,ప్రతి మార్కు ఎంతో విలువైనదని, ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రేరేపించారు.గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి విద్యార్థులను ఉత్సాహపరుస్తూ, తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు అలసట లేకుండా పట్టుదలతో ప్రయాణం కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ , అధ్యాపక బృందం పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా నృత్య ప్రదర్శనలు, వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించాయి.



# అత్యుత్తమ పోలీసు సేవకు ప్రతిష్టాత్మక రాష్ట్రపతి పోలీస్ మెడల్

## కరీంనగర్ అదనపు డీసీపీ పి. వెంకట రమణకు 'ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్'

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి) :**
పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలు, నిబద్ధత, సమర్థవంతమైన విధి నిర్వహణకు గుర్తింపుగా కరీంనగర్ కమిషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) పి. వెంకట రమణకు 'ప్రెసిడెంట్స్' పోలీసు మెడల్ ఫర్ మెరితోరియస్ సర్వీస్' ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ మెడల్స్‌లో భాగంగా ఆయన ఈ గౌరవాన్ని అందుకోనున్నారు. 1991లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పోలీస్ శాఖలో తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించిన పి. వెంకట రమణ, హైదరాబాద్ ట్విన్ సిటీస్‌లోని పలు కీలక, మతపరంగా సున్నితమైన ప్రాంతాలతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. 2017లో ఏసీపీగా పదోన్నతి పొందిన ఆయన హైదరాబాద్ ట్రాఫిక్ బ్రాంచ్, గోపాలాపురం, నార్త్ జోన్, టీఎస్ విజిలెన్స్, ఎస్ఆర్ నగర్ వెస్ట్ జోన్ తదితర ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. 2005లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తూ చత్రినాక, ముషీరాబాద్, అంబర్‌పేట్, జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్లలో ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు నిర్వహించారు.

**కీలక కేసుల ఛేదనలో కీలక పాత్ర**

సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన సమయంలో మాండ్రక్స్ కేసు, అక్రమ ఆయుధాల స్వాధీనం, నార్త్ ఇండియన్ గ్యాంగ్స్, నకిలీ స్టాంపుల కేసులు, నకిలీ ఇందిరా వికాస్ పత్రాలు, గంజాయి/నకిలీ సర్టిఫికెట్ల కేసులు తదితర కీలక కేసుల ఛేదనలో ఆయన కీలక పాత్ర పోషించారు. జడ్చర్ల ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన సమయంలో హత్యలు, హైవే దోపిడీలు, గ్యాంగ్‌రేప్ కేసులను ఛేదించి నిందితులకు శిక్షలు పడేలా దర్యాప్తు చేపట్టారు.

**అనేక పురస్కారాలు - విశిష్ట సేవలకు గుర్తింపు**

పి. వెంకట రమణ తన విశిష్ట సేవలకు ఇప్పటికే తెలంగాణ పోలీస్ సేవా పతకం (2010), తెలంగాణ పోలీస్ ఉత్తమ సేవా పతకం (2018), యూనియన్ హోం మినిస్టర్స్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్?2022 వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. వీటితో పాటు 107 క్యాష్ రివార్డులు, ఒక అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్, 7 ప్రశంసా పత్రాలు, 4 అభినందనలు, 15 ఎంఎస్ఈ లు, 162 జిఎస్ఈలు ఆయన సేవా రికార్డులో ఉన్నాయి.



2025 మే 22న అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన, 2025 జూన్ 2 నుంచి కరీంనగర్ కమిషనరేట్‌లో అదనపు డీసీపీ (అడ్మిన్) గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. క్రమ శిక్షణ, అంకితభావం, సమర్థవంతమైన దర్యాప్తు, ప్రజా భద్రత పట్ల నిబద్ధతతో విశిష్ట సేవలు అందించినందుకు పి. వెంకట రమణకు రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ లభించడం పట్ల కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఫోరెన్సిక్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

ముఖ్యంగా శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో రాత్రి వేళల్లో కూడా పోస్టుమార్టంలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా మెడికో-లీగల్ సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మోర్చరీలో సౌకర్యాలను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా పునరుద్ధరణ పనులు చేపట్టి, సరైన లైటింగ్‌తో పాటు ఇతర అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా, శాస్త్రీయంగా నిర్వహించేందుకు కొత్త డిసెక్షన్ టేబుళ్లను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మృతదేహాలను సురక్షితంగా, గౌరవప్రదంగా భద్రపరిచేందుకు లిలి4 కోల్డ్ ఫ్రీజర్ బాక్సులను మంజూరు చేసి మోర్చరీకి అందజేసినట్లులిలి తెలిపారు. ఈ అదనపు సదుపాయాలు మృతదేహాల గౌరవం, భద్రత, సంరక్షణను కాపాడటంతో పాటు పోస్టుమార్టం ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడతాయని అన్నారు. మెరుగైన మోర్చరీ సదుపాయాలతో ప్రజలకు, పోలీసు శాఖకు, న్యాయవ్యవస్థకు సకాలంలో నాణ్యమైన మెడికో-లీగల్ సేవలు అందించేందుకు మరింత అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగం న్యాయ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నందున, శాస్త్రీయ పద్ధతులు, నిష్పక్షపాత విధానం, సకాలంలో సేవలందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

**- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్**

**పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలంలోని ఆయిల్‌పామ్ తోటలను జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ శుక్రవారం సందర్శించి, రెండో మరియు మూడో సంవత్సరం ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి తోటల నిర్వహణ, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం తదితర అంశాలపై సాంకేతిక సూచనలు అందించారు. ఆయిల్‌పామ్ తోటల్లో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా రాబోయే సంవత్సరాల్లో మరింత మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి రైతులకు సూచించారు. ఈ ప్రభుత్వ సహకారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని రైతులందరూ ఎటువంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఆయిల్‌పామ్ సాగును చేపట్టి పంటల వైవిధ్యీకరణలో భాగస్వాములు కావాలని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలను ఉద్యానవన శాఖ అధికారులు నిరంతరం అందిస్తూ,ఆయిల్‌పామ్ సాగులో రైతులకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎచ్ ఇ ఓ రాముతో పాటు ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పుట్టినరోజును పురస్కరించుకుని..

**- పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు..**
**- వికలాంగులకు చేతికర్రలు పంపిణీ..**
**- కాంగ్రెస్ నాయకులు పెద్దల్లి తేజస్వి-ప్రకాష్..**

గోదావరిఖని, జనంసాక్షి :



రామగుండం ముద్దుబిడ్డ, ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ పుట్టినరోజు సందర్భంగా ప్రేమాభిమానాలతో ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది, తెలంగాణ యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పెద్దెల్లి తేజస్వి-ప్రకాష్ ఆధ్వర్యంలో ఫైవింక్లయిన్ సిక్కు వాడలోని గురుద్వారాలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ రామగుండం ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వృద్ధులకు, దివ్యాంగులకు చేతికర్రలు అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో పెద్ద మనుషులు కందునూరి రామస్వామి,మద్దెల మల్లన్న, తాత రాజేశం, మనోహర్ సింగ్,ఆజాద్ సింగ్,రామ్‌సింగ్ సబ్జిత్‌కౌర్, గీతాకౌర్, చాంద్ కౌర్తో పాటు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షలో వివిధ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద

**- ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**- ఆగస్టు 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పణకు అవకాశం**



పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) : డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, తెలంగాణ,హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న నిర్దేశిత అర్హతలు, విద్యార్హతలు, ఇతర నిబంధనలు, షరతులు కలిగిన ఆసక్తి గల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,స్కూల్ అసిస్టెంట్ల నుంచి వివిధ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్ష, తెలంగాణ,హైదరాబాద్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలోని కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ల పోస్టులకు, అలాగే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, ఎక్స్-ఆఫీషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి, సమగ్ర శిక్ష కార్యాలయంలో ఫారిన్ సర్వీస్ నిబంధనలు, షరతుల ప్రకారం నిర్దేశిత కాలానికి డిప్యూటేషన్‌పై నియామకం కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, హైదరాబాద్ కార్యాలయంతో పాటు జిల్లా విద్యాశాఖాధికారుల కార్యాలయాలు, ఎక్స్-ఆఫీషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారులు, సమగ్ర శిక్ష కార్యాలయాల్లో అసిస్టెంట్ కోఆర్డినేటర్ల పోస్టులకు ఓ.డి. ప్రాతిపదికన నియామకం కోసం కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖాధికారుల కార్యాలయాల్లో జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ల పోస్టులకు ఓ.డి. ప్రాతిపదికన నియామకం కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. అర్హత ప్రమాణాలు, విద్యార్హతలు, మార్గదర్శకాలు, నిబంధనలు, ఇతర పూర్తి వివరాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ స్కూల్ ఈడు తెలంగాణ గౌ ఇన్ లో పరిశీలించాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ ప్రక్రియ లిలి08.08.2026లిలి నుంచి ప్రారంభమైందని, దరఖాస్తుల సమర్పణకు 17.08.2026లిలి చివరి తేదీ అని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద తెలిపారు. అర్హత కలిగిన ఆసక్తి గల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,స్కూల్ అసిస్టెంట్లు గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు.



# ప్రతి గ్రామం, వార్డులో తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- క్షేత్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో**

**తాగునీటి సమస్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**

పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) : జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా, సమస్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,క్షేత్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామం, ప్రతి వార్డులో తాగునీటికి సంబంధించిన సమస్యలను గుర్తించాలని సూచించారు. గ్రామాలు,వార్డుల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలు,అవసరమైన చర్యలకు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు. తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి నాణ్యతలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు,వార్డుల్లో తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, తాగునీటికి సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్,మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణచందర్,ఏఈ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు,కార్మిక,విద్యార్థి,నిరుద్యోగుల వ్యతిరేకి ప్రధాని మోడీ

### సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

రామడుగు(జనంసాక్షి):

కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సిపిఐ ప్రచార జాతా నిర్వహించి ముగింపు రామడుగు మండలంలో జరిగిందని, 9 రోజులు పాటు జరిగిన ప్రచార జాత విజయవంతంగా రామడుగు మండలం లో ముగిసిందని పంజాల శ్రీనివాస్ తెలిపారు శుక్రవారం రామడుగు మండలం గుండి, రామడుగు, గోపాలరావుపేట లో జరిగిన ప్రచార జాతాకు సిపిఐ మండల కార్యదర్శ ఉమ్మెంతల రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ జాతాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యా,వైద్యాన్ని పేదలకు అందనంత దూరం చేస్తుందని,కార్పొరేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిందని,నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకుందని, నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని, నీటి పేపర్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో కేంద్రం వ్యవహరించిన తీరు తీవ్ర అక్షయపనీయమని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం భయభ్రాంతులకు గురి చేయడం సిగ్గుచేటని, ఒకవైపు యువతను ప్రశ్నించాలని ప్రగల్బాలు పలుకుతూనే మరోవైపు ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నాడని ఆరోపించారు. కేరళ రాష్ట్రానికి చెందిన ఒక ఎంపీ పంచ కట్టుకొని పార్లమెంటుకు వస్తే అవహేళన చేస్తున్న బిజెపి దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత చూపుతుందని, కట్టుబొట్టు, తినే ఆహారం లాంటి వాటిపై ఆంక్షలు విధించడమేంటని ప్రశ్నించారు. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం కోసం ప్రాకులాడుతున్నారని, డీలిమిటేషన్లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం పొంచి ఉందని అన్నారు.రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి అనేక ఇబ్బందుల పాలు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన రైతాంగం నిర్వహించిందని, ఆ పోరాట ఫలితంగా స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పారని,రైతుల కనీసం మద్దతు ధర చట్టం అమలు చేయకుండా రైతాంగాన్ని విస్మరిస్తుందని,కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కాలరాస్తూ చివరకు సమ్మె చేసే హక్కును కూడా హరింప చేయడానికి బిజెపి పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో దిల్లీలో సెప్టెంబర్ 1న పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమం జరగనుందని,రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వ విధానాలపై మరిన్ని పోరాటాలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.జాతాలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి,జాతా కో ఆర్డినేటర్స్ కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బోయిని అశోక్,గూడెం లక్ష్మి,నాగెల్లి లక్ష్మారెడ్డి,రామడుగు మండల సిపిఐ కార్యదర్శి ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,మాజీ మండల కార్యదర్శి గోడిషెల తిరుపతి గౌడ్,గంటె రాజేశం,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కౌన్సిల్ సభ్యులు బీర్ల పద్మ,కొట్టె అంజలి,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,బామండ్లపెల్లి యుగేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ చారి,సిపిఐ మండల నాయకులు వేముల మల్లేశం,కనకయ్య, నాయకులు బాకం ఆంజనేయులు,రమేష్,బీర్ల స్వాతి,స్వప్న,విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ తాగునీటిపై గ్రామ సభ

రామడుగు(జనంసాక్షి):

రామడుగు మండలంలోని కొరటపల్లి గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు కలుషితమవుతోందని కాలనీవాసులు, గ్రామ ప్రజలు స్థానిక సర్పంచ్ శ్రీమతి మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ గారి దృష్టికి తీసుకువచ్చారు.విషయాన్ని వెంటనే స్పందించిన సర్పంచ్ శ్రీమతి మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ గారు సంబంధిత అధికారులకు సమాచారం అందించి, స్వయంగా మంచినీటి ట్యాంకు పైకి వెళ్లి నీటి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ మహిళలు, ప్రజలతో గ్రామ సభ నిర్వహించారు.తాగునీటి నాణ్యతపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో పాటు ల్యాబ్ టెక్నీషియన్లను పిలిపించి నీటి నమూనాలను సేకరించి, ల్యాబ్‌లో నాణ్యతను పరిశీలించారు. గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.అనంతరం గ్రామ సభలో పాల్గొన్న మహిళలు, గ్రామ ప్రజలు మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటిని వినియోగించుకుంటామని తీర్మానం చేసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీమతి మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎటువంటి కలుషిత నీరు అందకుండా, నాణ్యమైన మరియు సురక్షితమైన తాగునీటిని నిరంతరం సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రజల ఆరోగ్యం, తాగునీటి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీడీఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్లు, అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి భారీగా చేరికలు



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14, (జనంసాక్షి) : సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాలలోని పలు గ్రామాలకు చెందినవారు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరగా సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ మజీద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితక్క ప్రజల సమస్యల పరిష్కరం కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని, ఉద్యమకారుల, సింగరేణి కార్మికుల, ఆటో కార్మికుల, నిరుద్యోగుల పక్షాన, నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలంటూ ఉద్యమాలు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. కవితక్క ప్రతిపాదిస్తున్న పాంచజన్య పథకాలు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం వంటి ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం జరుగుతుందన్నారు. దాదాపు 50 మందికి పైగా మహిళలు, యువకులు, ప్రజలు పార్టీలో చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2029లో తెలంగాణకు కల్వకుంట్ల కవితక్కను ముఖ్యమంత్రి చేయడమే మన అందరి లక్ష్యం అన్నారు. కవితక్క ఆశయాలు, పాంచజన్య సూత్రాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లి, మహిళల, యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి రావాలన్నారు. సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేవ పార్టీని బలోపేతం చేయాలని మజీద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్వాడి దేవరాజు, సయ్యద్ జావిద్, కదిరే రేణుక, లాస్య, అశోక్, బైరి రాజేష్, కొర్రి రమేష్‌లు పాల్గొన్నారు.

## ఫిట్ ఇండియా-హెల్త్ ఇండియా..

**- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా..**

**- 'ఖని'లో 2కే ఫిట్‌నెస్ ర్యాలీ..మాస్ వర్క్‌ఔట్..**





గోదావరిఖని, జనంసాక్షి :

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం (మగువ) ట్రూఫిట్ జిమ్ నిర్వాహకులు ఫిట్ ఇండియా–హెల్త్ ఇండియా కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఎన్టీపీసీలో ప్రారంభమైంది. శాతవాహన పీజీ కళాశాల గ్రౌండ్ వరకు 2కే ఫిట్‌నెస్ ర్యాలీ నిర్వహించారు.జాతీయ జెండాలతో నిర్వహించిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం పీజీ కళాశాలలో మాస్ వర్క్‌ఔట్, హెల్త్ అండ్ ఫిట్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గోదావరిఖని వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రావు హాజరయ్యారు.లయన్స్ క్లబ్ ప్రతినిధులు సోమారపు లావణ్య,భవాని, స్వరూప, శశికళ, గాలి సునీత, వొల్లాల సురేష్, ఎర్ర కొమురన్న, మహేందర్,కందుల సంధ్యారాణి,అబ్దుల్ షకీల్,యువత, శాతావాహన కాలేజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యకమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి, క్రీడలు, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, యువత సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం (మగువ) అధ్యక్షురాలు అంబటి సంతోష్‌రావు – అర్చన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా దేశ బలానికి కూడా ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యకరమైన పౌరుల తోనే బలమైన దేశాన్ని నిర్మించగల మన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.ఫిట్ ఇండియా,హెల్త్ ఇండియా సందేశాన్ని ప్రతి కుటుంబానికి తీసుకెళ్లడమే మా లక్ష్యమన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సంతోష్‌రావు–అర్చన కృతజ్ఞతలు తెలిపారు.




## రామగుండం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని..- 60 మంది రక్తదానం..

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ జన్మదినం సందర్భంగా రామగుండం లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో 60 మంది న్యాయవాదులు, యువకులు రక్తదానం చేశారు.కేక్ కట్ చేసి మక్కాన్‌సింగ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్‌లో మక్కాన్‌సింగ్ గొప్ప పదవులను అధిరోహించాలని కొప్పుల శంకర్ అన్నారు.అనంతరం భోజన,పండ్ల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నాయకులు అయోధ్యసింగ్, బొంతల రాజేష్, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, కాల్వ లింగస్వామి, తిప్పరపు శ్రీనివాస్, సింహాచలం, కార్పొరేటర్లు ఫజల్,దాసరి సాంబమూర్తి, గడ్డం శ్రీనివాస్,యుగేందర్, గట్ల రమేష్, ముస్తఫా,లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మాదాసు శ్రీనివాస్,ముస్కె రవికుమార్, తాజ్ బాబా,గంగుల చంద్రశేఖర్,సీనియర్ న్యాయవాదులు మేడ చక్రపాణి, శ్రీహరి,పోయిల సాగర్, న్యాయవాదులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి స్కూల్‌కు నూతన బస్ ప్రారంభం..



గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో సింగరేణి స్కూల్‌కు స్పాన్సర్ చేసిన నూతన స్కూల్ బస్‌ను శుక్రవారం సెక్టర్-2లోని సింగరేణి స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యం,భద్రతను దృష్టిలో పెట్టుకుని స్కూల్ బస్‌ను అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు పాఠశాలకు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు ఈ బస్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని విధాలుగా సహకరించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సింగరేణి స్కూల్‌కు స్కూల్ బస్‌ను స్పాన్సర్ చేసిన గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, స్థానిక కార్పొరేటర్ కాల్వల పద్మావతి,పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీపీసీ రామగుండంలో ‘హర్ ఘర్ తిరంగా’ ప్రదర్శన..

గోదావరిఖని, జనంసాక్షి :
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఎన్టీపీసీ రామగుండంలో ఈ నెల 13 నుండి 20వ తేదీ వరకు ఒక ప్రత్యేక ‘హర్ ఘర్ తిరంగా’ ప్రదర్శనను నిర్వహిస్తోంది. దేశభక్తి స్ఫూర్తిని,జాతీయ జెండా గొప్ప వారసత్వాన్ని చాటిచెప్పే ఈ ప్రదర్శన,ఐక్యత, గర్వం జాతీయ గుర్తింపు వంటి విలువలను స్వీకరించేలా అందరినీ ప్రోత్సహిస్తుంది. ఎన్టీపీసీ రామగుండం అండ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్‌కుమార్ సమంత ముఖ్యఅతిథిగా, దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) అధ్యక్షురాలు రాఖీ సమంత సమక్షంలో ఈ ప్రదర్శన ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ‘తిరంగా’ ప్రాముఖ్యతను,అలాగే భారతదేశ స్వాతంత్ర్య పోరాటం,జాతీయ గుర్తింపు ప్రస్థానాన్నివివరించే అంశాలు ప్రదర్శించబడుతున్నాయి. ఎన్టీపీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు,ఎన్టీపీసీ టౌన్‌షిప్ నివాసితులు ఈ ప్రదర్శనను సందర్శించారు. ఎన్టీపీసీ కుటుంబం,విస్తృత సమాజంలో బలమైన దేశభక్తి భావనను పెంపొందించడంలోనూ,‘హర్ ఘర్ తిరంగా’స్ఫూర్తిని చాటడంలోనూ ఎన్టీపీసీ రామగుండానికి ఉన్న నిబద్ధతను తెలిపారు.




## ఫోరెన్సిక్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలి..

**కలెక్టర్ కోయ శ్రీహర్ష..**

- రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాల మోర్చరీలో మెరుగైన సదుపాయాలు..
- 4 కోల్డ్ ఫ్రీజర్ బాక్సుల ఏర్పాటు..కొత్త డిసెక్షన్ టేబుళ్లు, లైటింగ్‌తో ఆధునీకరణ..

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగం ద్వారా ప్రజలకు, పోలీసు శాఖకు, న్యాయవ్యవస్థకు సకాలంలో నాణ్యమైన మెడికో-లీగల్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగంలో ప్రతి నెల సుమారు 30 మెడికో-లీగల్ పోస్టుమార్టంలు నిర్వహిస్తున్నారని, ఇందులో పలు క్లిష్టమైన, సవాళ్లతో కూడిన కేసులు కూడా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఫోరెన్సిక్ వైద్యులు శాస్త్రీయ పద్ధతుల్లో, నిష్పక్షపాతంగా,సకాలంలో పోస్టుమార్టంలు నిర్వహిస్తూ పోలీసు శాఖ దర్యాప్తులో, న్యాయవ్యవస్థలో న్యాయం జరిగే ప్రక్రియలో కీలక సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సందర్భాల్లో, ముఖ్యంగా శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో రాత్రి వేళల్లో కూడా పోస్టుమార్టంలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా మెడికో-లీగల్ సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మోర్చరీలో సౌకర్యాలను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా పునరుద్ధరణ పనులు చేపట్టి, సరైన లైటింగ్‌తో పాటు ఇతర అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా, శాస్త్రీయంగా నిర్వహించేందుకు కొత్త డిసెక్షన్ టేబుళ్లను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మృతదేహాలను సురక్షితంగా, గౌరవప్రదంగా భద్రపరిచేందుకు లి4 కోల్డ్ ఫ్రీజర్ బాక్సులను మంజూరు చేసి మోర్చరీకి అందజేసినట్లులి తెలిపారు. ఈ అదనపు సదుపాయాలు మృతదేహాల గౌరవం, భద్రత, సంరక్షణను కాపాడటంతో పాటు పోస్టుమార్టం ప్రక్రియను మరింత సమర్థవంతంగా మెరుగైన మోర్చరీ సదుపాయాలతో ప్రజలకు, పోలీసు శాఖకు, న్యాయవ్యవస్థకు సకాలంలో నాణ్యమైన మెడికో-లీగల్ సేవలు అందించేందుకు మరింత అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగం న్యాయ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నందున, శాస్త్రీయ పద్ధతులు, నిష్పక్షపాత విధానం, సకాలంలో సేవలందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహాత్మా జ్యోతిరావుపూలే..సావిత్రిబాయిఫూలే ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకం..

**- విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..**



గోదావరిఖని, జనంసాక్షి :
సామాజిక సమానత్వం, విద్య, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల సేవలు చిరస్మరణీయమని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... సమాజం లో శతాబ్దాలుగా కొనసాగిన అసమానతలు, వివక్షకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు విద్య అందించడమే కాకుండా, అణగారిన వర్గాల ప్రజలకు విద్య, గౌరవం, ఆత్మగౌరవం కల్పించేందుకు పూలే దంపతులు చేసిన కృషి దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదన్నారు. సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ పాఠశాలలను నిర్వహించి, బాలికలు విద్యావంతులుగా ఎదగడానికి మార్గదర్శకంగా నిలిచారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు విద్యే నిజమైన విముక్తికి మార్గమని నమ్మి, ఆ దిశగా అహర్నిశలు కృషి చేసిన సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శప్రాయురాలని అన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించడం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, వారి ఆశయాలను సమాజంలో మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యతను గుర్తుచేసే సందర్భమని రాజ్‌ఠాకూర్ అన్నారు. వారి ఆలోచనలు, సామాజిక సంస్కరణల స్ఫూర్తితో విద్య, సమానత్వం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు సామాజికంగా వెనుకబడిన వర్గాల సం క్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే చూపిన మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరికీ విద్య, సమాన అవకాశాలు,గౌరవప్రదమైన జీవనం అందేలా సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

